## విలేకరులు కావలెను

ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..

సంప్రదించండి...

8333818121

ఎడిటర్ పెనగొండ సతీష్



# తొలి ఆకాంక్ష

TGTEL/25/A1964

akankshanews.com

తెలుగు సంచలన దిన పత్రిక



## రిపోర్టర్లు కావలెను

సామాన్యుడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా నూతనంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగకర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాలో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు | మండల | నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 102 ఎడిటర్ :పెనుగొండ సతీష్ శనివారం 29 నవంబర్ 2025 పేజీలు 8 వెల 5.00


## ఉడుపితో అనుబంధం
# విడదీయరానిది

**లక్ష కంఠ భగవద్గీత పఠనంలో మోడీ**



(ఆకాంక్ష న్యూస్)

బెంగళూరు, నవంబర్ 28 :ఉడుపి రావడం తనకు చాలా ప్రత్యేకమైంది అని ప్రధాని మోడీ అన్నారు. కర్ణాటకలోని ఉడుపిలో మోడీ పర్యటించారు. అంతకముందు భారీ ర్యాలీ నిర్వహించారు. రోడ్డుకు ఇరువైపుల నుంచి ప్రజలు పూల వర్షం కురిపించారు. అనంతరం ఉడుపిలోని ప్రసిద్ధ శ్రీకృష్ణ




మఠానికి వచ్చారు. ఈ సందర్భంగా లక్ష కంఠ భగవద్గీత పఠనంలో పాల్గొన్నారు. జగద్గురు శ్రీ శ్రీ సుగుణెళింద్ర తీర్థ స్వామీజీ విశ్వగీత పర్యాయ.. ప్రధాని మోడీని సత్కరించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. ఉడుపి జనసంఘ్, భారతీయ జనతా పార్టీకి సుపరి పాలన నమూనాకు కర్మభూమిగా పేర్కొన్నారు. 1968లో ఉడుపి ప్రజలు జనసంఘ్ నుంచి వీఎస్. ఆచార్యను మున్సిపల్ కార్పొరేషన్ కు ఎన్నుకున్నారని గుర్తుచేశారు. ఉడుపిలో కొత్త పాలనకు ప్రజలు

2 లో



## పంచాయితీ ఎన్నికలపై
# సిఎం ఫోకస్

**- 1నుంచి రేవంత్ జిల్లాల పర్యటన**

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 28 : పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో సిఎం మరోమారు జిల్లాల్లో పర్యటించి పార్టీ అభ్యర్థలను గెలిపించేందుకు ప్రచారం నిర్వహించనున్నారు. ఈ క్రమంలో జిల్లాల పర్యటనకు సీఎం రేవంత్ సిద్ధమయ్యారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసింది. మొత్తం ఆరు రోజుల పాటు సీఎం జిల్లాల టూర్ కొనసాగనుంది. ఆరు రోజులు ఆరు

2 లో

## కెసిఆర్ దొంగదీక్షలతో తెలంగాణ రాలే

- ఉనికి కోసం దీక్షాదివస్ పేరుతో డ్రామాలు
- సోనియా దయవల్లనే తెలంగాణ సాకారం
- ఎస్సీ,ఎస్టీ, బిసి విద్యార్థుల త్యాగాలు మరువలేనివి
- బిసి రిజర్వేషన్ల అంశం ముగియలేదు
- మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 28 : తెలంగాణ ఉద్యమ సమయంలో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన దీక్ష కారణంగానే తెలంగాణ రాలేదని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా తీసుకున్న నిర్ణయం వల్లనే తెలంగాణ సాకారమయ్యిందన్నారు. అంతేగానీ కెసిఆర్ దొంగ దీక్షలతో కాదని సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారంఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ వల్ల తెలంగాణ రాలేదన్నారు. దీక్ష పేరుతో కేసీఆర్ ఎనిమిది రోజులు ఫ్లూయిడ్స్ తీసుకున్నారని.. దీక్ష పేరుతో కేసీఆర్ నాటకం చేశారని ఆరోపించారు. కేసీఆర్ దీక్ష చేసిన సమయంలో డాక్టర్స్ ఇచ్చిన రిపోర్టులను కేటీఆర్‌కు పంపుతామని పీసీసీ చీఫ్ అన్నారు. కేసీఆర్ దీక్షతో తెలంగాణకు వచ్చింది ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో చనిపోయింది ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డలని తెలిపారు. కేసీఆర్ దీక్ష విరమిస్తే

2 లో

## అధికారాలను హరించేదిగా
# కేంద్ర విత్తన బిల్లు

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, నవంబర్ 28 : రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను హరించే విధంగా కేంద్ర విత్తన బిల్లు ఉందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు. కేందప్రభుత్వం తీసుకువచ్చిన విత్తన ముసాయిదా బిల్లుపై మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు.. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీలో సెంట్రల్ డ్రాఫ్ట్ సీడ్స్ బిల్లు-2025 రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి

2 లో

## హైదరాబాద్ రైల్వే స్టేషన్ల అభివృద్ధి: కిషన్ రెడ్డి



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 28 : సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వచ్చే ఏడాదిలో పూర్తవుతాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను అధికారులతో కలిసి శుక్రవారం కేంద్రమంత్రి పరిశీలించారు. హైదరాబాద్‌లోని అన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు పూర్తి చేసి వచ్చే ఏడాది అందుబాటులోకి తెస్తామన్నారు. హైటెక్ సిటీతో పోటీపడే విధంగా అక్కడి రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. రూ.35 కోట్లతో రెండు విడతలుగా పనులు జరుతున్నాయని, వచ్చే ఫిబ్రవరిలోపు తొలి విడత పూర్తవుతాయన్నారు. సంక్రాంతి సందర్భంగా 16 ప్రత్యేక రైళ్లు ఇక్కడ ఆపుతామని పేర్కొన్నారు.

## యంగ్ ఇండియా స్కూల్స్ కాదు

- పురుగలన్నం లేకుండా కాపాడండి
- ఎక్స్ వేదికగా హరీష్ రావు డిమాండ్



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 28 : మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పుకుంటూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూడా నాణ్యమైన ఆహారం అందించలేని పరిస్థితి నెలకొన్నదని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పురుగులతో కూడిన అన్నం అందించిన ఘటనను

2 లో

## కెసిఆర్ దీక్ష చేసినప్పుడు
# మీరంతా ఏమయ్యారు

**- విమర్శకులకు మాజీమంత్రి తలసాని విసుర్లు**

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, నవంబర్28 : బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మీద అవాకులు చవాకులు పేలినంత మాత్రాన ఆయన చరిత్ర మారదని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ స్పష్టం చేశారు. 2009 నవంబర్ 29వ తేదీన నాటి టీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చేపట్టిన దీక్ష ఒక చరిత్ర అని ఆయన అభివర్ణించారు. ఈ దీక్షపై పలువురు సోయి లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కొత్త బిచ్చగాళ్లు పొద్దు ఎరగరు అన్నట్లుగా కొంత మంది వ్యాఖ్యలు చేస్తున్నారని

2 లో

## బీసీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం

- 42శాతం రిజర్వేషన్ల పేరుతో మోసం
- కామారెడ్డి డిక్లరేషన్ తుంగలో తొక్కిన అధికార పార్టీ
- బీజేపీ ఎంపి ఈటల రాజేందర్ విమర్శ



(ఆకాంక్ష న్యూస్)

హనుమకొండ, నవంబర్ 28 : బీసీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపి ఈటల రాజేందర్ విమర్శించారు. ఓట్ల కోసం ఆ పార్టీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్లపై వెనక్కి తగ్గినందుకు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన డిమాండ్ చేశారు. తమకు అన్యాయం చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై బీసీలు కత్తులు నూరుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామాల్లో పూర్తి వ్యతిరేకత ఉందని.. ఇక, భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు గెలిచే అవకాశమే లేదని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరుగుతున్నాయని చెప్పారు. గ్రామాల్లో మళ్లీ అభివృద్ధి జరగాలంటే భాజపాతోనే సాధ్యం. స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం సరిగా చేయలేదు. కుల ధ్రువీకరణ పత్రం కోసం సర్వర్లు పని చేయక అభ్యర్థులు ఇబ్బంది పడుతున్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌ను

2 లో

## కామారెడ్డిలో
# కవిత రైల్ రోకో

- బిసిలకు 42 శాతం రిజర్వేషన్లకు డిమాండ్
- అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించిన పోలీసులు
- కాళేశ్వరంతోనిజామాబాద్‌కు ఒరిగిందేమీ లేదని వ్యాఖ్య
- నిజాం సాగర్ పూడికతీత పనులు వెంటనే చేపట్టాలి
- జుక్కల్ ప్రాంతంలో జిన్నింగ్ మిల్ ఏర్పాటు చేయాలి
- కామారెడ్డి పర్యటనలో జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్

(ఆకాంక్ష న్యూస్)

కామారెడ్డి, నవంబర్ 28 : కామారెడ్డిలో తెలంగాణ జాగృతి కార్యకర్తలు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. ఈక్రమంలో నిరసన చేస్తున్న జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అడ్డుకున్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శుక్రవారం రైల్‌రోకో నిర్వహించారు. కవిత పట్టాలపై బైఠాయించి ఆందోళన చేశారు. కార్యకర్తలను పోలీసులు అడ్డుకునే క్రమంలో తోపులాట జరిగి ఆమె చేతికి స్వల్ప గాయమైంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత శుక్రవారం కామారెడ్డిలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ



కామారెడ్డిలో కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో రైలు రోకో నిర్వహించారు. ఆమెతో పాటు తెలంగాణ జాగృతి నాయకులు రైలు పట్టాలపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు కవితను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కవిత డిమాండ్ చేశారు. అనంతరం వారు ట్రాక్‌పై కూర్చొని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మరోవైపు అప్రమత్తమైన కామారెడ్డి పోలీసులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందితో కలిసి జాగృతి నేతలను అక్కడ నుంచి తప్పించే ప్రయత్నం చేస్తుండటంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ

2 లో

## సమస్యలు పరిష్కరించని కాంగ్రెస్

**- నగరంలో అధ్వాన్న రోడ్లను పట్టించుకోరా**

**- మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్**




(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 28 : కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లుగా ఏదైనా చిన్న సమస్యను కూడా పరిష్కరించలేదని

2 లో

## పంచాయితీ ఎన్నికలకు లైన్ క్లీయర్

- ఈ దశలో స్టే విధించలేమని స్పష్టీకరణ
- తామే ఎన్నికలు నిర్వహించాలని... స్టే ఎలా విదిస్తాం
- పిటిషనర్‌ను ప్రశ్నించిన ధర్మాసనం



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 28 : పంచాయతీ ఎన్నికల నిర్వహణపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ దశలో ఎన్నికలపై స్టే విధించలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. సబ్ క్యాటగిరీ రిజర్వేషన్ లేనందుకు మీరు ఎన్నికలు రద్దు చేయాలని కోరుకుంటున్నారా..? అని పిటీషనర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ జీవో- 46పై హైకోర్టులో శుక్రవారం

2 లో

# అంబర్‌పేట ఎస్ఐ గన్ మిస్ కేసు

## కొనసాగుతున్న విచారణ

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 28 : అంబర్‌పేట్ ఎస్ఐ గన్ మిస్సింగ్ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. గన్ మిస్సింగ్‌పై ఎస్ఐ భానుప్రకాష్ రెడ్డి పొంతనలేని సమాధానాలు చెబుతున్నట్లు తెలుస్తోంది. ఎక్కడ పెట్టానో గుర్తులేదు అంటూ సమాధానాలు ఇస్తున్నట్లు పోలీసులు తెలిపారు. భాను ప్రకాష్ ఐదు నెలల క్రితమే గన్‌ను మిస్ చేశాడు. జర్నీలో ఎక్కడో బ్యాగ్ పోగొట్టుకున్నా అని చెబుతూ వచ్చాడు. అయితే గత ఐదు నెలల నుంచి గన్ మిస్ అయిన విషయాన్ని పై అధికారులకు చెప్పకుండా ఎస్ఐ దాచిపెట్టినట్లు తెలుస్తోంది. మరొక ఉద్యోగం రావడంతో ఏపీకి వెళ్లేందుకు ఎన్వోసీని ఎస్ఐ అడుగగా.. సర్వీస్ రివాల్వర్ ఇవ్వాలని వారు సూచించారు. దీంతో అసలు బండారం బయటపడింది. ఎస్ఐ భానుప్రకాష్ తన గన్‌ను మిస్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో అంబర్‌పేట్ పోలీసులు ఇన్వెస్టిగేషన్ కొనసాగుతోంది.రోవైపు పోలీసు శాఖకు మచ్చ తెచ్చే విధంగా ఎస్ఐ ప్రవర్తించినట్లు తెలుస్తోంది. బెట్టింగ్‌లను ఆపాల్సిన ఎస్ఐ.. విపరీతంగా బెట్టింగ్‌లు ఆడి లక్షలు పోగొట్టుకున్నట్లు సమాచారం. అంతే కాకుండా బెట్టింగ్ కోసం ఏకంగా తన పొలాన్నే అమ్ముకున్న వైనం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. కడప జిల్లాలో ఉన్న రాయచోటిలో పొలాలను ఎస్ఐ అమ్ముకున్నాడు. దాదాపు రూ.96 లక్షలకు పైగా డబ్బులను ట్రాన్సాక్షన్ చేసినట్లు పోలీసులు గుర్తించారు.

# మహానటి సావిత్రి 90వ జయంతి వేడుకలు

## - డిసెంబర్ 1నుంచి 6 వరకు రవీంద్రభారతిలో నిర్వహణ

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 28 : మహానటి సావిత్రి 90వ జయంతి సభలను నిర్వహించబోతున్నట్లు ఆమె కూతురు విజయ చాముండేశ్వరి ప్రకటించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో డిసెంబర్ 1 నుంచి 6 వరకు 'సావిత్రి మహోత్సవ్' పేరిట ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రముఖ కళా సంస్థ 'సంగమం' ఫౌండేషన్‌తో కలిసి నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో సావిత్రి గారి సినిమాల ప్రదర్శన, పాటల పోటీలు ఉంటాయి. డిసెంబర్ 6న జరిగే సావిత్రి 90వ జయంతి సభలో 'మహానటి' చిత్ర దర్శక నిర్మాతలైన నాగ్ అశ్విన్, ప్రియాంకా దత్, స్వప్నాదత్, 'సావిత్రి క్లాసిక్స్' పుస్తక రచయిత సంజయ్ కిషోర్, ప్రచురణకర్త బొల్లినేని కృష్ణయ్యని ప్రత్యేకంగా సత్కరించనున్నారు. మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షతన జరిగే ఈ సభకి భారత పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరు అవుతున్నారు. చలన చిత్ర ప్రముఖులు ఆత్మీయ అతిథులుగా విచ్చేయనున్నారు.

# తాగి వచ్చి నిత్యం వేధింపులు

## - తట్టుకోలేక హత్య చేసిన భార్య

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 28 :రోజూ మద్యం తాగి వచ్చి వేధిస్తున్న భర్తను వదిలించుకునేందుకు అతడిని భార్య అంతమొందించింది. కుమారుడు, మరొకరితో కలిసి మెడకు టవల్ బిగించి హత్య చేసింది. ఈ ఘటన మేడిపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోడుప్పల్ దేవేందర్‌నగర్‌కు చెందిన బండారు అంజయ్య (55) ప్రైవేటు పాఠశాల బస్సు డ్రైవర్. అతనికి భార్య ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. నిత్యం మద్యం తాగివచ్చి భార్య, పిల్లలను వేధింపులకు గురి చేస్తున్నాడు. గురువారం రాత్రి భార్య బుగమ్మ, కుమారుడు రాజు, బంధువు శేఖర్‌తో కలిసి అంజయ్య మద్యం తాగారు. అర్ధరాత్రి భార్య, కుమారుడు, బంధువు కలిసి అంజయ్య మెడకు టవల్ బిగించి ఊపిరాడకుండా చేసి చంపేశారు. అడ్డుకోవడానికి ప్రయత్నించిన అంజయ్య కుమార్తెను గదిలో బంధించారు. జరిగిన విషయం కుమార్తె చెప్పడంతో పోలీసులు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆర్థిక సమస్యలతో మనస్పర్థలు

## భార్య బలవన్మరణంతో ఒంటరైన చిన్నారి

(ఆకాంక్ష న్యూస్)

నర్సీపట్నం, నవంబర్ 28 : ఆర్థిక ఇబ్బందులు దంపతుల మధ్య మనస్పర్థలకు దారితీయడంతో మాటామాటా పెరగడంతో క్షణికావేశానికి లోనైన భార్య ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది.దీంతోవీరిద్దరి మూడున్నరేళ్ల బిడ్డ తల్లిలేని వాడయ్యాడు గొలుగొండ మండలం కొంగశింగికి చెందిన విశ్రాంత నేవీ ఉద్యోగి అరిట ప్రసాద్ (36) పదవీ విరమణ తరవాత వచ్చిన డబ్బు దాదాపు రూ. 20 లక్షలతో షేర్లు కొనుగోలు చేసి పూర్తిగా నష్టపోయాడు. పదిహేనేళ్లకు పైగా నేవీలో ఉద్యోగం చేసిన దాచుకున్న డబ్బు షేర్లలో కోల్పోవడంతోపాటు చేసిన అప్పులు తీర్చలేక ఊళ్లో అల్లరిపాలయ్యాడు. పదవీ విరమణ తరవాత అందిన సొమ్ముతో ఆనందంగా జీవిద్దామన్న తన మాట భర్త పెడచెవిన పెట్టడంతో భార్య భర్తని నిలదీసింది. ఇప్పటికే ఇల్లు గుల్లయిందని, భవిష్యత్తు అగమ్యగోచరమైందని.. ఎంత చెప్పినా మారేలా లేడని మనస్తాపానికి గురైై భార్య లక్ష్మీపార్వతి (26) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో కుటుంబంలో వివాదం అలముకుంది. పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# రెండ్రోజుల లాభాలకు బ్రేక్

## స్వల్ప నష్టాలతో ముగిసిన సూచీలు

న్యూఢిల్లీ, నవంబర్ 28 :గత రెండ్రోజుల్లో భారీగా లాభపడిన దేశీయ సూచీలు శుక్రవారం నేల చూపులు చూశాయి. విదేశీ మదుపర్లు 1, 225 కోట్ల రూపాయల విలువైన షేర్లను అమ్మేయడం నెగిటివ్ ప్రభావాన్ని చూపించింది. అలాగే క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడం, గరిష్టాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణ సూచీలను వెనక్కి లాగింది. దీంతో ఈ రోజు సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాలతో రోజును ముగించాయి. గత సెషన్ ముగింపు (85, 720)తో పోల్చుకుంటే శుక్రవారం ఉదయం దాదాపు 50 పాయింట్ల లాభంతో మొదలైన ఉదయమంతా లాభనష్టాలతో దోబూచులాడింది. అయితే చివరి గంటల్లో అమ్మకాలు వెల్లువెత్తడంతో నష్టాల బాట పట్టింది. చివరకు సెన్సెక్స్ 13 పాయింట్ల నష్టంతో 85, 706 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 12 పాయింట్ల నష్టంతో 26, 202 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో ఎస్ఆర్ఎఫ్, వరుణ్ బేవరేజెస్, లారస్ ల్యాబ్స్, హిందుస్థాన్ జింక్, కల్యాణ్ జువెల్లర్స్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. గెయిల్ ఎమ్‌సీఎక్స్ ఇండియా, ఏంజెల్ వన్, ఆస్ట్రాల్ లిమిటెడ్, ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 69 పాయింట్ల నష్టంతో రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ 15 పాయింట్లు లాభపడింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 89.46గా ఉంది.

# జోగుగూడెంలో సర్పంచ్ పదవికి వేలం

## - 20లక్షలకు దక్కించుకున్న వ్యక్తి
## - ఆంజనేయ ఆలయానికి వినియోగిస్తామని వెల్లడి

(ఆకాంక్ష న్యూస్)

ఖమ్మం,నవంబర్28 :తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సర్పంచి పదవి దక్కించుకోవడం కోసం పలువురు నేతలు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. పలుచోట్ల వేలం పాటలు సాగుతున్నాయి. గ్రామపంచాయితీ అభివృద్ధి కోసం అంటూ గ్రామ పెద్దలు ధరలు నిర్ణయిస్తున్నారు. ఈ క్రమంలోనే పలు చోట్ల ఆ పదవిని బహిరంగ వేలం వేస్తున్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం జోగుగూడెం పంచాయతీ సర్పంచి పదవికి బహిరంగ వేలం వేశారు. వేలంలో ఏడుగురు అభ్యర్థులు పోటీపడగా.. వారిలో అత్యధికంగా ఒకరు రూ.20లక్షలకు సర్పంచి పదవిని దక్కించుకున్నారు.

# మున్సిపాలిటీల విలీనానికి బిజెపి వ్యతిరేకం: రామ్

హైదరాబాద్, నవంబర్ 28 : జీహెచ్ఎంసీలో పలు మున్సిపాలిటీలను విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామ్‌చందర్‌రావు వెల్లడించారు. మున్సిపాలిటీ విలీనం అశాస్త్రీయంగా ఉందన్నారు. మజ్లిస్ పార్టీకి లబ్ధి చేకూర్చేందుకే మున్సిపాలిటీలను విలీనం చేస్తున్నారని ఆరోపించారు. విలీనంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు. ఏ ప్రాతిపదికన విలీనం చేస్తున్నారో చెప్పాలన్నారు. శివారు మున్సిపాలిటీల తీరు అధ్వాన్నంగా ఉందని, ఇప్పుడు మరింత అధ్వాన్నంగా మారగలదని అన్నారు.

# పంచాయితీ ఎన్నికలకు లైన్ క్లీయర్

మొదటి పేజీ తరువాయి

విచారణ జరిగింది. 42 శాతం రిజర్వేషన్ జీవో విచారణ సమయంలో పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని తామే చెప్పినట్లు హైకోర్టు గుర్తు చేసింది. గతంలో 2009లో ఇదే తరహా పరిస్థితి వచ్చినప్పుడు జీహెచ్ఎంసీ ఎలక్షన్‌ను రద్దు చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలపగా.. ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చాక కోర్టుల జోక్యం ఉండకూడదని ఈసీ అడ్వొకేట్ చెప్పుకొచ్చారు. అయితే, ఈ దశలో తాము ఎలాంటి జోక్యం చేసుకోలేమని మరోసారి స్పష్టం చేసింది. తామే ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించి, తామే స్టే ఎలా ఇస్తాం. అంటూ ధర్మాసనం ప్రశ్నించింది. ఈ క్రమంలో డెడికేటెడ్ కమిషన్ రిపోర్టును బహిర్గతం చేసి కాపీ ఇవ్వాలని పిటిషనర్ న్యాయవాది కోరారు. అందుకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు తేల్చిచెప్పింది. సబ్ కేటగిరి రిజర్వేషన్లపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆరు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం హుకుం జారీ చేసింది. తదుపరి విచారణను 8 వారాలకు వాయిదా వేసింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీవో 46పై అభ్యంతరంపై వ్యక్తం చేస్తూ గురువారం వెనుకబడిన కులసంఘాలు ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశాయి. అత్యంత వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లు కేటాయించాలని పిటిషనర్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. బీసీలలో ఏబీసీడీ వర్గాల ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. ఈక్రమంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. ఎన్నికల పక్రియ మొదలైనందున ఈ దశలో స్టే విధించలేమని తేల్చి చెప్పింది. నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎందుకు సవాల్ చేస్తున్నారని ప్రశ్నించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను 8 వారాలకు వాయిదా వేసింది.

# బీసీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ తుంగలో తొక్కింది. బీసీ రిజర్వేషన్లపై డ్రామాలాడింది. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎంపీ ఈటల తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులకు గుర్తులు ఉండవని.. గెలిచిన వారిని కాంగ్రెస్ నుంచి గెలిచారని చెప్పుకుందామని భావిస్తున్నారేమో అంటూ సందేహం వ్యక్తం చేశారు. కానీ కాంగ్రెస్ చేసిన మోసానికి బీసీలు కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని...హామీ ఇచ్చేటప్పుడు తెలియదా? అంటూ అధికార పార్టీ నేతలపై నిప్పులు చెరిగారు. బీసీల జనాభా ఎంతో తేల్చకుండా రిజర్వేషన్లు ఎలా చేస్తారంటూ కాంగ్రెస్ సర్కారును ఆయన సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్‌లో నాడు బీఆర్ఎస్ భూములు లాక్కున్నట్టే నేడు కాంగ్రెస్ పార్టీ లాక్కుట్టుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ భూ కుంభకోణాల కు హద్దు లేదు.. దీనికి మూల్యం చెల్లించక తప్పదంటూ ఎంపీ ఈటల హెచ్చరించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలోనే అధిక భూములు లాక్కుంటున్నారంటూ సోదాహరణగా వివరించారు. భూముల కోసమే జీహెచ్ఎంసీ పరిధి విస్తరించినట్లు అయితే.. దాని కంటే దరిద్రం ఇంకోటి లేదని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

# సమస్యలు పరిష్కరించని కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి

ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బిజెపి నేత ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. ఉప్పల్ హైదరాబాద్ రోడ్డును రెండేళ్లయినా బాగు చేయడంలో విఫలం అయ్యారని అన్నారు. ఫ్లై ఓవర్ నిర్మాణంలో ఉండగా జాతీయ రహదారిని బాగు చేయాలన్న ఆలోచన కూడా ఈ ప్రభుత్వానికి లేదన్నారు. గత రెండేళ్లుగా ఎందుకు దీనిపై అశ్రద్ధగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. నగరంలో అనేక రోడ్లు అధ్వాన్నంగా ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. ఎంతసేపు ఎలక్షన్లు కలెక్షన్లు అన్న రీతిలో పాలన సాగుతోందని ప్రభాకర్ మండిపడ్డారు. బిసి రిజర్వేషన్ల పేరుతో ఓట్ల కోసం ఆ పార్టీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్లపై వెనక్కి తగ్గినందుకు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తమకు అన్యాయం చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై బీసీలు ఆగ్రహంగా ఉన్నారని అన్నారు. హైదరాబాద్‌లో నాడు బీఆర్ఎస్ భూములు లాక్కున్నట్టే నేడు కాంగ్రెస్ పార్టీ లాక్కుట్టుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్న భూములను అప్పనంగా కొట్టేసే ప్రయత్నం సాగుతోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ భూ కుంభకోణాలకు హద్దు లేదు.. దీనికి మూల్యం చెల్లించక తప్పదంటూ హెచ్చరించారు. భూముల కోసమే జీహెచ్ఎంసీ పరిధి విస్తరించినట్లుగా ఉందని అన్నారు. వసతుల కల్పన లేకుండా పరిధి విస్తరిస్తే ఏం లాభమని అన్నారు.

# కామారెడ్డిలో కవిత రైల్ రోకో

మొదటి పేజీ తరువాయి

తరుణంలో కవితను అరెస్ట్ చేశారు. ఈ పెనుగులాటలో కవిత చేతికి స్వల్ప గాయమైంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేవలం 17 శాతం రిజర్వేషన్లతోనే పంచాయతీ ఎన్నికలకు వెళ్లడం దారుణమన్నారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా కాంగ్రెస్, బీజేపీలు అడ్డుకుంటూ కుట్రలు చేస్తున్నాయని కవిత ఆరోపించారు. ఇకపోతే కాళేశ్వరం ప్రాజెక్టుపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత షాకింగ్ కామెంట్స్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు ఒరిగిందేమీ లేదని విమర్శలు చేశారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూడికతీతను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు. నిజాంసాగర్ టూరిజం, కౌలాస్ కోట ఓ స్పాట్‌గా ఏర్పాటు చేయాలని సూచించారు. మొంథా తుఫానుతో జిల్లాలో పత్తి రైతులు నష్టపోయారని చెప్పుకొచ్చారు. జుక్కల్ ప్రాంతంలో జిన్నింగ్ మిల్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. జిన్నింగ్ మిల్ కోసం జాగృతి పోరాటం చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన వారికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల అనుమతి పేరుతో డబ్బులు తీసుకోవద్దని సూచించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ నియోజకవర్గంలో ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. సర్పంచ్ ఎన్నికల్లో యువత ముందుకు వచ్చి ఆయా సమస్యలపై పార్టీలను ప్రశ్నించాలని సూచించారు. రోడ్ల కోసం ఆందోళన చేస్తుంటే జుక్కల్ ఎమ్మెల్యే యువకుల మీద కేసులు పెట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. యువతపై నమోదైన కేసులను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. 317 జీవోతో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ సర్కార్ వెంటనే ఉద్యోగులను తిరిగి స్వస్థలాలకు పంపించాలని సూచించారు. గొర్రెల కోసం డీడీలు కట్టి చాలా మంది అప్పుల పాలయ్యారని పేర్కొన్నారు. అర్హులకు వెంటనే గొర్రెలు పంపిణీ చేయాలని కోరారు. ఆటోవాళ్లకు వేల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కవిత డిమాండ్ చేశారు.

# సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నాం

మొదటి పేజీ తరువాయి

మల్లోజుల, ఆశన్న లొంగుబాటు, హిడ్మా ఎన్‌కౌంటర్‌తో పార్టీ బలహీనమైందని పేర్కొన్నారు. మిగతావారు లొంగిపోవాలన్న కేంద్రం విజ్ఞప్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. 2026 జనవరి 1న సాయుధ పోరా టాన్ని విరమించుకుంటా మన్నారు. ఆయుధాలు అప్పగించి ప్రభుత్వ పునరావాసాన్ని అంగీకరిస్తామని చెప్పారు. తమకు సహకరించే రాష్ట్రంలో లొంగిపోవడానికి సిద్ధమని పేర్కొన్నారు. అంద రూ లొంగిపోయే వరకు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రభుత్వాలు సంయమనం పాటించాలని కోరారు. జన జీవన స్రవంతిలో కలిసేందుకు తమకు కొంత సమయం కావా లని గతవారం మావోయిస్టులు లేఖ రాసిన సంగతి తెలిసిందే.

# కెసిఆర్ దీక్ష చేసినప్పుడు మీరంతా ఏమయ్యారు

మొదటి పేజీ తరువాయి

ఆయన వ్యంగ్యంగా అన్నారు. ప్రత్యేక రాష్ట్రం రాకుంటే.. కాంగ్రెస్ పార్టీ ఎక్కడిది?.. తెలంగాణ ప్రభుత్వం ఎక్కడి దంటూ ఈ సందర్భంగా ఆ పార్టీ నేతలను తలసాని శ్రీనివాసయాదవ్ సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ విలేకర్లతో మాట్లాడుతూ.. బతుకమ్మ పేరుతో ఆనాడు తమ ప్రభుత్వం చీరలు పంచితే.. ప్రస్తుతం ఇందిరమ్మ చీరలంటూ పేరు మార్చారని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆయన నిప్పులు చెరిగారు. ఈ చీరలు పంపిణీకి కేసీఆర్ తన పేరు పెట్టుకోలేదని గుర్తు చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో కేసీఆర్ దీక్షా దివాస్‌ను ఘనంగా నిర్వహిస్తామని మాజీ మంత్రి తలసారి స్పష్టం చేశారు. రాష్ట్ర చరిత్ర తెలియని వాళ్ళు మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు మాట్లాడుతున్న వాళ్ళు.. తెలంగాణ ఏర్పాటు చేసే సమయంలో ఎక్కడున్నారంటూ? ప్రశ్నించారు. కేసీఆర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించకుంటే.. ఇప్పుడు మాట్లాడుతున్న వాళ్ళకి పదవి ఎక్కడిదని కాంగ్రెస్ పార్టీ నేతలను ఈ సందర్భంగా ఆయన బల్ల గుద్ది ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చారని నిండు అసెంబ్లీలోనే కేసీఆర్ చెప్పారని గుర్తు చేశారు. కాంగ్రెస్ వాళ్ళ లాగా మూర్ఖుల్లా తాము మాట్లాడమని తలసాని శ్రీనివాసయాదవ్ స్పష్టం చేశారు.

# పంచాయితీ ఎన్నికలపై సిఎం ఫోకస్

మొదటి పేజీ తరువాయి

జిల్లాల్లో సీఎం రేవంత్ పర్యటించనున్నారు. సీఎం రేవంత్ పర్యటన షెడ్యూల్ ఇలావుంటి. డిసెంబర్ 1న మహబూబ్ నగర్ జిల్లా మక్తల్, 2న ఖమ్మం జిల్లా కొత్తగూడెం, 3న కరీంనగర్ జిల్లా హుస్నాబాద్, 4న ఆదిలాబాద్, 5న నర్సంపేట, 6న నల్గొండ జిల్లా దేవరకొండలో పర్యటించనున్నారు.తెలంగాణలో త్వరలో పంచాయతీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. మొదటి విడత వచ్చే నెల డిసెంబర్ 11, రెండో విడత డిసెంబర్ 14, మూడో విడత డిసెంబర్ 17న ఉంటుంది. అయితే, ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన చేపట్టనున్నారని తెలుస్తోంది. తాజాగా, సీఎం రేవంత్ జిల్లాల పర్యటన ప్రకటనతో కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత జోష్ నెలకొంది.

# కెసిఆర్ దొంగదీక్షలతో తెలంగాణ రాలే

మొదటి పేజీ తరువాయి

విద్యార్థులు పోరాటాన్ని కొనసాగించారని అప్పటి సంగతులను గుర్తుచేశారు. విద్యార్థుల ఆవేదన చూసి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని తెలిపారు. కిరోసిన్ పోసుకున్న హరీష్ రావుకి అగ్గిపెట్టె దొరకలేదా అని ప్రశ్నించారు. ఫ్లూయిడ్స్ తీసుకుని ఐరోమ్ షర్మిల 16 ఏండ్లు దీక్ష చేశారన్నారు. ఉనికి కోల్పోయిన బీఆర్ఎస్ కోట్లాది రూపాయలతో దీక్షా దివాస్ చేస్తోందని విమర్శించారు. తెలంగాణ కోసం దీక్ష చేసినట్లు కేసీఆర్ నాటకం ఆడారని.. ఇప్పుడు దీక్షా దివాస్ పేరుతో మళ్ళీ సెంటిమెంట్ రగిల్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. దీక్షా దివాస్‌ను పక్కన పెట్టి సోనియా గాంధీకి పాలాభిషేకాలు చేయాలని హితవుపలికారు. తెలంగాణలో కేసీఆర్, ఆయన పార్టీకి నూకలు చెల్లిపోయాయని భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ముగిసిన అధ్యాయమని కేసీఆర్‌కు అర్థమైందని.. అందుకే ఆయన బయటకు రావడం లేదంటూ కామెంట్స్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై మహేష్ గౌడ్ స్పందిస్తూ.. బీసీ రిజర్వేషన్ల పెంపుపై కోర్టుకు వెళ్తామన్నారు. ఇంద్రా సహానీ, కృష్ణమూర్తి కేసులను ఛాలెంజ్ చేస్తామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశం ముగిసిపోలేదని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల పెంపు కోసం బీజేపీ అడ్డు పడుతోందని ఆరోపించారు. ఈ విషయంపై బీసీ నాయకులు.. బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల ఇండ్లకు వెళ్ళి ప్రశ్నించాలని కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడాలని ఎంపీలకు విన్నవించినట్లు తెలిపారు. హిడ్మా, గణపతి ప్రజాసేవ కోసం త్యాగం చేశాని పీసీసీ చీఫ్ అన్నారు. లొంగిపోదామని వచ్చే మావోయిస్టులకు అవకాశం ఇవ్వాలన్నారు. లొంగిపోదాం అనుకునే మావోయిస్టులు తెలంగాణకు రావచ్చని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ వాళ్లు మతం పేరుతో విషం నింపుతున్నారని మండిపడ్డారు. మతాల పేరుతో చిచ్చు పెట్టినన్ని రోజులు ఇండియా ముందుకు పోదని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు.

# యంగ్ ఇండియా స్కూల్స్ కాదు

మొదటి పేజీ తరువాయి

గుర్తుచేస్తూ, ముందుగా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు పురుగులు లేని అన్నం పెట్టండని సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావు ప్రశ్నించారు. సీఎంగా, విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్నిసార్లు సమీక్షలు జరిపారో, విద్యార్థులకు కల్తీ ఆహారం పెడుతున్న వారిపై ఇప్పటిదాకా ఎన్ని చర్యలు తీసుకున్నారో ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామని అన్న మాటలు ఎక్కడికి పోయాయి? మీ మాటలకు విలువ లేదు, ఆచరణలో దిక్కులేదని హరీష్ రావు విమర్శించారు. పాఠశాలల్లో ఆహార నాణ్యతపై ఆందోళన వ్యక్తం చేస్తూ, బడిలో చదువుకోవాల్సిన విద్యార్థులే రోడ్ల మీదకు వచ్చి 'పురుగులన్నం మాకు వద్దు' అని నిలదీస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. రెండు సంవత్సరాలుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్కాంలతోనే నిండిపోయిందని, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టలేదని హరీష్ రావు ఆరోపించారు. కొమరం భీం ఆసిఫాబాద్ ఘటనపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

# అధికారాలను హరించేదిగా కేంద్ర విత్తన బిల్లు

మొదటి పేజీ తరువాయి

తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. విత్తన ముసాయిదా బిల్లుపై సర్టిఫికేషన్ అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండాలని సూచించారు. నకిలీ విత్తనాలను నియంత్రించాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేకపోతే ఎలా సాధ్యమని ప్రశ్నించారు. విత్తన ముసాయిదా బిల్లుపై అభ్యంతరాలు, సవరణలు రాష్ట్ర ప్రభుత్వం తరపున పంపాలని అధికారులకు మార్గనిర్దేశర చేశారు. జిల్లాల వారీగా రైతు సమావేశాలు నిర్వహించి సంబంధిత అధికారులు అభిప్రాయ సేకరణ చేయాలని ఆదేశించారు. పంట నష్ట పరిహారం విషయంలో విత్తన ముసాయిదా బిల్లులో స్పష్టత లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వ పక్షాన కేంద్ర ముసాయిదా విత్తన బిల్లుపై అభ్యంతరాలు, సవరణలు గట్టిగానే తెలుపుతామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు.

# ఉడుపితో అనుబంధం విడదీయరానిది

మొదటి పేజీ తరువాయి

పునాది వేశారని తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, సన్యాసులు, పండితులు, వివిధ రంగాలకు చెందిన పౌరులతో భగవత్ గీతను ఏకగ్రీవంగా పారాయణం చేయించారు. ఇక ఈ కార్యక్రమానికి హాజరైన పిల్లలు దగ్గర నుంచి చిత్రాలను సేకరించాలని భద్రతా సిబ్బందిని, పోలీసు సిబ్బందిని మోడీ కోరారు.

# ప్రేమించిన యువతికి మరో యువకుడితో వివాహం

మొదటి పేజీ తరువాయి

తల్లిదండ్రులు ఆమెకు మరో యువకుడితో పెళ్లి జరిపించారు. దీంతో మనస్తాపానికి గురైన శ్రీకాంత్‌రెడ్డి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సభ్యులు వెంటనే గుర్తించి ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ శ్రీకాంత్‌రెడ్డి మృతిచెందారు. ఈ ఘటనతో శ్రీకాంత్ కుటుంబం.. నిజామాబాద్ పట్టణంలో మృతదేహంతో ఆందోళనకు దిగింది. ఇంతలో పోలీసులు వీరి ఆందోళనను అడ్డుకున్నారు. దీంతో శ్రీకాంత్‌రెడ్డి కుటుంబ సభ్యులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. శ్రీకాంత్‌రెడ్డి మృతిపై నిజామాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని అతడి కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.




# రాష్ట్ర స్థాయి చెకుముఖి పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపిక

మంథని. నవంబర్ 28(ఆకాంక్ష) : మంథని పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో నిర్వహించిన చెకుముఖి టాలెంట్ పోటీలలో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి చెకుముఖి టాలెంట్ పరీక్షకు ఎంపికైనట్లు శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ జే. సురేష్ కుమార్ పేర్కొన్నారు. విద్యార్థి ఎం. సాయి 10వ తరగతి, విద్యార్థి ఎం. చరణ్ 9వ తరగతి,జీ. అభిరామ్ 8వ తరగతి లు ప్రథమ స్థానంలో ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఇంకా ఇలాంటి విజయాలు సాధించి మన పాఠశాలను ఉన్నత స్థాయికి చేకూర్చాలని తెలియచేసారు.



# రోడ్డు ప్రమాదంలో ఎన్టీపీసీ కార్మికుడు మృతి

పెద్దపల్లిటౌన్.నవంబర్28(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా అందుగులపల్లి సమీపంలో శుక్రవారం చోటు చేసుకున్న సంఘటన స్థానికులను తీవ్ర విషాదంలో ముంచేసింది. అందుగులపల్లి గ్రామానికి చెందిన పిడుగు గోపాల్ (38) ఎన్టీపీసీలో కార్మికుడిగా పని చేస్తూ కుటుంబాన్ని సాగిస్తున్నాడు. ప్రతిరోజు మాదిరిగానే విధులకు వెళ్లడానికి ద్విచక్రవాహనంపై బయలుదేరిన గోపాల్ బైక్‌ను వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. దీంతో గోపాల్ బైక్‌పై నుండి ఎగిరిపడి రోడ్డుపై పడగా తలపై తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటనను చూసిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు.పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేష్ తన సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.అనంతరం మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై మల్లేష్ తెలిపారు. గోపాల్ ఆకస్మిక మరణంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్రంగా విలపిస్తున్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి

## - నివాళులు అర్పించిన బీసీ నాయకులు



పెద్దపల్లిటౌన్.నవంబర్ 28(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమర్‌నగర్‌లో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని బీసీ సంఘ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. పూలే విగ్రహానికి పూలమాలులు వేసి, కొబ్బరికాయలు కొట్టి గౌరవాభివందనం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన బీసీ నాయకులు కూడా పాల్గొన్నారు. అనంతరం బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూమహాత్మ జ్యోతిరావు పూలే కేవలం సామాజిక సంస్కర్త మాత్రమే కాకుండా భారత దేశంలో కుల నిర్మూలనకు బాటలు వేసిన మహానేత అని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల విద్యా అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసిన పూలే ఆదర్శంగా నిలిచారని తెలిపారు. కుల వివక్ష లేని సమాజ నిర్మాణం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని గుర్తుచేశారు. బీసీ వర్గాలను చైతన్యపరచడంలో, ఆర్థిక%-%రాజకీయంగా ఎదగడానికి మార్గం చూపడంలో పూలే పాత్ర అపారం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ కౌన్సిలర్లు బూతగడ్డ సంపత్, తాడూరి శ్రీమన్నారాయణ, నుగిళ్ల మల్లయ్య, భూషణ వేనా సురేష్ గౌడ్, దొడ్డుపల్లి జగదీష్, నంసని శ్రీనివాస్, బూతగడ్డ అజయ్, భీమజు సురేందర్, నక్క సంతోష్, తిరిగి శ్రీనివాస్ గౌడ్, నాగుల మల్యాల రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన జీవనమే పురోగతికి మార్గం

## - మండల విద్యాధికారి సురేందర్

## - ముగిసిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు




పెద్దపల్లిటౌన్ నవంబర్ 28(ఆకాంక్ష) : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాలు-2025 జిల్లా స్థాయి పోటీలు శుక్రవారం పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఎంఈఓ సురేందర్,మాజీ ఎంఈఓ డానియల్,జిల్లా చెకుముకి కన్వీనర్ లక్ష్మణ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి శాస్త్రీయ వైఖరిని అభివృద్ధి చేసుకోవాలని,మూఢనమ్మకాలు, డ్రగ్స్, బెట్టింగ్స్ వంటి దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలని సురేందర్ హితవు పలికారు. శాస్త్రీయ దృక్పథంతోనే మంచి పౌరులుగా ఎదగడం,పురోగతి సాధ్యమవుతుందని డానియల్ స్పష్టం చేశారు,అలాగే శాస్త్రీయ జ్ఞానంతో పాటు విలువలతో కూడిన జీవన నైపుణ్యాలు అలవర్చుకోవాలని లక్ష్మణ్ సూచించారు. జిల్లాలోని 14 మండలాల నుండి మొత్తం 78 మంది విద్యార్థులు పాల్గొనగా, మంథని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,మంథని జిహెచ్ఎస్ తెలుగు మీడియం, అంతర్గాం కేజీబీవీ రెసిడెన్షియల్, ప్రయివేటు పాఠశాలల నుండి సోక్రటిక్ హార్ట్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ ఏడాది రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు డిసెంబర్ మూడో వారంలో కరీంనగర్ జిల్లాలో జరగనున్నాయని,జిల్లా విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరుకావాలని నిర్వాహకులు ఆహ్వానించారు.జిల్లా నలుమూలల నుండి పోటీలకు హాజరైన విద్యార్థులకు భోజన వసతిని ఏర్పాటు చేసిన దేవేందర్ సింగ్‌కు నిర్వాహకులు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.రత్నం,సైన్స్ ఉపాధ్యాయురాలు శ్రీలక్ష్మి,జేవీవీ సభ్యులు షకీల్,జై.శ్రీ విష్ణు, స్వామి, ఎండి.రహీం,కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్ అభ్యర్థులకు వెంటనే సర్టిఫికేట్లు జారీ చేయాలి

## పివైఎల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల రమేష్ డిమాండ్




గోదావరిఖని. నవంబర్ 28(ఆకాంక్ష) : స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అభ్యర్థులకు అవసరమైన కులం, నివాసం, ఆదాయం తదితర ధృవపత్రాల జారీపై తీవ్రమైన సమస్యలు ఎదురవుతున్నాయని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పెండ్యాల రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలై మూడే రోజులు మాత్రమే ఉండగా అభ్యర్థులు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ విలువైన సమయాన్ని కోల్పోతున్నారని ఆయన పేర్కొన్నారు. మీ సేవలో పోర్టల్ ద్వారా దరఖాస్తులు సమర్పించినప్పటికీ సర్వర్ డౌన్ సమస్యలతో పాటు, జిపిఏ, ఆర్ఐ, ఎమ్మార్వోలు అందుబాటులో లేకపోవడం వల్ల సర్టిఫికెట్లు అందుకోవడం ఆలస్యమవుతోందని రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్టిఫికెట్లు పొందడానికి రెండు, మూడు రోజులు పట్టడం వల్ల అభ్యర్థుల ప్రచారానికి కూడా అంతరాయం కలుగుతోందని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి, అదే రోజు సర్టిఫికెట్లు జారీ చేసే విధానాన్ని అమలు చేయాలని జిల్లా కలెక్టర్, తహసీల్దార్లను ఆయన కోరారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగడానికి అధికారులు అందరూ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని, అభ్యర్థుల ఆందోళనలను తీర్చాలని రమేష్ డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య ప్రక్రియను సజావుగా కొనసాగించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల యువజన సంఘం పెద్దపల్లి జిల్లా కమిటీ విజ్ఞప్తి చేశారు.

# స్వాతంత్ర్య సమరయోధుల స్థూపంను సంరక్షించండి

## -జిల్లా కలెక్టర్ ను కోరిన వారసుల సంఘం



పెద్దపల్లిటౌన్. నవంబర్ 28 (ఆకాంక్ష): భారత దేశ సంవిధానం ను సూచిస్తూ పెద్దపల్లి లోని పాత ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో స్థాపించిన స్వాతంత్ర్య సమరయోధుల స్థూపంకు రక్షణ కల్పించాలని తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం పెద్దపల్లి అధ్యక్షులు బాలసాని వెంకటేశం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.భారత దేశం కు స్వాతంత్ర్యం సిద్ధించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భన్ని పురస్కరించుకొని 1972 ఆగస్టు 15 నుండి 1973 ఆగస్టు 14 వరకు దేశ వ్యాప్తంగా అధికారికంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను ప్రభుత్వం అధికారరికంగా జరపడం తో పాటు ఆ ఉత్సవలలో భాగంగా భారత దేశ సంవిధానాన్ని తెలియజేస్తూ పెద్దపల్లి లోని నాటి పంచాయతీ సమితి నేటి ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో ప్రభుత్వం త్రిభాష లో ప్రచురిస్తూ స్వాతంత్ర సమరయోధుల స్మృతి చిహ్నం గా స్థూపంను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కాని ప్రస్తుతం నాటి పంచాయతీ సమితి అయిన నేటి ఎంపీడీఓ కార్యాలయం స్థలం ను ప్రజల రవాణా సౌకర్యార్థం నేటి ప్రభుత్వం పెద్దపల్లి బస్ డిపోకు కేటాయించగా అక్కడ బస్ డిపో పనులు ప్రారంభంచేయగా అట్టి స్థూపం చుట్టు నిర్మించిన కంపౌండ్ వాల్ ను శిథిలం చేశారాని, దీంతో పవిత్రమైన భారత సంవిధాన స్వాతంత్ర్య సమరయోధుల స్థూపం కు అభద్రత చోటు చేసుకుందని పేర్కొన్నారు. కావున అట్టి స్థూపం కు భద్రత కల్పిస్తూ సురక్షిత మైన ప్రాంతంలో ఏర్పాటు చేయవలిసిందిగా కోరుతూ తమ సంఘం పక్షాన జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చినట్లు బాలసాని వెంకటేశం తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వారసుల సంఘం ప్రధాన కార్యదర్శి కోల వెంకటేశ్వరావు, కోశాధికారి వెలగందుల శ్రీనివాస్ పాల్గొన్నారు.



# పేద విద్యార్థుల కోసం వాటర్ ఫిల్టర్ వితరణ

మంథని. నవంబర్ 28(ఆకాంక్ష) : మంథని మండల పరిషత్ ప్రాథమిక బాలికల పాఠశాల విద్యార్థులకు శుక్రవారం రోజున 1972 పూర్వ విద్యార్థులు బ్యాచ్ వాటర్ ఫిల్టర్ వితరణ కార్యక్రమంను చేపట్టారు. ఈ పాఠశాలలో 52 మంది పేద విద్యార్థులు చదువుకుంటున్నా సందర్భంగా తమ వంతు చేయూత అందించడానికి విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీటి కోసం బ్లూ స్టార్ వాటర్ ఫిల్టర్ మరియు పాకెట్ డిక్షనరీలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మంథని 1972 %దీూుజు% కి చెందిన మారుపాక సత్యనారాయణ, చిల్లప్ప గారి నారాయణ ,వరాల అరవిందు, రాంపల్లి మారుతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత, ఉపాధ్యాయులు ఇందిరా స్వామి లు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# బాల్య వివాహాల నిర్మూలన మనందరి బాధ్యత




పెద్దపల్లిటౌన్. నవంబర్ 28(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా పెద్ద కాల్వలలోని మస్జిద్ ప్రాంగణంలో శుక్రవారం మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త దయా అరుణ మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం గానీ, ప్రోత్సహించడం గానీ చట్టరీత్యా తీవ్రమైన నేరమని స్పష్టం చేశారు. బాల్య వివాహాల నిషేధ చట్టం%-%2006ను వివరించిన ఆమె, 18 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు, 21 సంవత్సరాల లోపు మగపిల్లలకు వివాహం జరపడం చట్టవిరుద్ధమని చెప్పారు. బాల్య వివాహాన్ని అనుమతించినా, నిర్వహించినా, జరుగడానికి సహకరించినా, ఆ వివాహానికి హాజరైన వారైనా అందరూ నిందితులుగా పరిగణించబడతారని పేర్కొన్నారు.ఈ నేరానికి సంబంధించి సెక్షన్ 9, 10, 11(1), 13(10) ప్రకారం గరిష్టంగా రెండు సంవత్సరాల జైలు శిక్ష లేదా లక్ష రూపాయల వరకు జరిమానా లేదా రెండూ విధించబడతాయి. ఇది బెయిల్ లభించని నేరం అని గుర్తుచేశారు.ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసినా వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, అలాగే అత్యవసర నంబర్లు 112, 100లకు ఉచితంగా కాల్ చేసి సమాచారం అందించాలని ఆమె ప్రజలకు సూచించారు. బాలల హక్కులు, ఉన్నత విద్య, పోక్సో చట్టం, సఖి కేంద్రం సేవలు, మహిళల హక్కులపై సమావేశంలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సుచరిత, సమత, యం.డి. మోహిన్, యం.డి. రహీం, అబ్దుల్ మాలిక్, అబ్దుల్ మతిన్, సయ్యద్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# రేపే జిల్లా స్థాయి చదరంగ పోటీలు

పెద్దపల్లిటౌన్. నవంబర్ 28(ఆకాంక్ష) : పెద్దపల్లి పట్టణంలో ఈ నెల 30న ఆదివారం జిల్లా చదరంగ సమాఖ్య, మంతెన సత్యనారాయణ సంయుక్త ఆధ్వర్యంలో కీ.శే. మంతెన అరుణ స్మారక చదరంగ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా చదరంగ సమాఖ్య అధ్యక్షులు గడ్డాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన క్రీడాకారులు ఆదివారం ఉదయం 9 గం.ల లోపు అమర్ చంద్ కళ్యాణ మండపంలో తమ పేర్లను సకాలంలో నమోదు చేసుకోవాలని కోరారు. ఈ పోటీలలో విజేతలకు 8 నగదు బహుమతులు మొదటి బహుమతిగా రూ.1000 నుండి మొదలుకొని ఎనిమిదో బహుమతి రూ.200 వరకు అందజేస్తామని, అండర్-9, అండర్-11 క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. క్రీడాకారులు చెస్ బోర్డులు, పావులు తామే వెంట తెచ్చుకోవాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసారు. క్రీడాకారులకు మధ్యాహ్న భోజన సౌకర్యం సమకూరుస్తామన్నారు. ఇతర వివరాలకు జి.శ్రీనివాస్ సెల్: 9515342207, పడాల నాగరాజు సెల్: 9848676263, సూరజ్ భాను సింగ్ సెల్: 8096659481 లో సంప్రదించాలని సూచించారు.

# పూలే చరిత్రను ప్రతి బీసీ బిడ్డ అర్థం చేసుకోవాలే...



మంథని. నవంబర్ 28(ఆకాంక్ష) : మహాత్మా జ్యోతిరావు పూలే చరిత్రను ప్రతి బీసీ బిడ్డ అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. జ్యోతీరావు పూలే వర్ధంతి సందర్భంగా మంథనిలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పుట్టి మధు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేండ్లైనా అత్యధిక శాతం బీసీలకు పూలే అంటే తెలియకపోవడం బాధాకరమన్నారు. ఎస్సీ సామాజికవర్గానికి అంబేద్కర్ అర్థం అయిందు కానీ బీసీ వర్గాలకు పూలే అర్థం కాలేదన్నారు. నాటి నుంచి నేటి వరకు మహనీయులను వాడుకుని అధికారంలోకి వస్తున్న కాంగ్రెస్ పాలకులు అటు తర్వాత వారిని విస్మరిస్తున్నారని వివరించారు. ఇప్పటికి బీసీలకు 42శాతం రిజర్వేషన్ అని చెప్పి కేవలం 17శాతం మాత్రమే అమలు చేశారని, ఇదే కాంగ్రెస్ నైజం అని గమనించాలని, ఇదే విషయాన్ని ఆనాడు పూలే చెప్పారన్నారు. రాముడు కృష్ణుడి చరిత్ర తాల పత్ర గ్రంథాల్లో రాసి ఉందని పురోహితులు చెప్తే మనకు తెలుస్తుందని, కానీ ఆనాడు పరిపాలించిన బ్రిటిష్ పరిపాలన అనంతరం వచ్చిన రాజ్యాంగంలో పూలే చరత్ర ఉందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. అప్పటి చరిత్రనే పూలే చరిత్ర ఉందని కానీ ఇప్పటి వరకు మనం అర్థం చేసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సాంకేతిక పరిజ్ఞానంపెరిగిన తరుణంలో యూట్యూబ్‌పెన్ చేస్తే అన్ని విషయాలను తెలుసుకోవచ్చని ఆయన వివరించారు. తన పుట్టుక గురించి ఎవరికి తెలియకపోయినా తన చావు మాత్రం గొప్పగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగం అనుసరించే అన్ని అమలు చేయాలన్నదే తన పోరాటం అని ఆయన తెలిపారు. తాను ఎమ్మెల్యే కాక ముందు నుంచే మహనీయుల చరిత్రను చాటి చెప్తున్నామని, 2016లో ఇక్కడ పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పదేండ్లకే రిజర్వేషన్‌లు ఉండాలని రాజ్యాంగంలో పొందుపరిస్తే ఇరువై ఎండ్లు పెంచుకోవాలని చూస్తున్నారని అన్నారు.ఒకరు ఎదిగితే మరో పదిమందిని పైకి తీసుకురావాలని చూడాలే తప్ప, కేవలం మనమే ఎదుగాలని చూడద్దని ఆయన సూచించారు. ఒక కవి, ఒక సైంటిస్టు, ఒక డాక్టర్, ఫిలాసఫర్ కలిస్తె జ్యోతిరావు పూలే అని అంత గొప్ప మహనీయుడని ఆయన అభివర్ణించారు, ఆనాడే వ్యవసాయం,చదువు మట్టి గురించి గొప్పగా ఆలోచన చేశారన్నారు, ఆనాడు బ్రాహ్మణులు నడిపిన పత్రికల్లో సైతం పూలే ఆలోచనలను రాశారని, అంత గొప్ప మహనీయుడి గురించి మనం అర్థం చేసుకోకపోవడం బాధాకరమని ఆయన అన్నారు.చదువు సంస్కారం భవిష్యత్ కోసమేనని చెప్పిన మహనీయుడని వివరించారు. వర్షాధారిత పంటలతో ప్రమాదం అని, చెరువులు, కుంటలు బావులు తవ్వడంతో పాటు గుట్టలపై చెక్‌డ్యాంలు నిర్మించుకోవాలని చెప్పాడని ఆయన గుర్తు చేశారు. ఓపెన్ కాస్ట్ సందర్శనలో బాల గోపాల్ సైతం పూలే మాటలనే గుర్తు చేశారన్నారు. మహనీయులను అర్థం చేసుకుంటేనే భవిష్యత్ బాగుంటుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్సోళు కేవలం ఒక్కరినే పూజిస్తారని, వారి గురించే చెప్తరని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికి తాను ప్రతి రోజు మహనీయుల గురించే ఆలోచన చేస్తానని, పూలే చరిత్రలోని 65 అధ్యాయాల్లో 45 అధ్యాయాలు విన్నానని తెలిపారు. పూలే, అంబేద్కర్‌లను అర్థం చేసుకుని రేపటి తరాలకు చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కాంగ్రెస్ నాయకులకు తనను ద్వేషిస్తారని, ఆనీ ఎందుకు ద్వేషిస్తున్నారో తెలియని, అలాగే తమ నాయకుడిని పొగుతారని, ఎందుకు పొగుడుతున్నారో తెలియని పరిస్థితి ఇక్కడ నెలకొందన్నారు. భవిష్యత్ గురించి గొప్పగా ఆలోచన చేసిన మహాత్మా జ్యోతిరావుపూలే, రాజ్యాంగం అందించిన అంబేద్కర్‌ల చరిత్ర తెలుసుకుని వారిని అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం జ్యోతిరావు సావిత్రీబాయి పూలే చిత్రపటాలను పలువురికి అందజేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లోకి వచ్చే ఆ పార్టీల నేతలను ప్రశ్నించాలి

### - ముఖ్యమంత్రి రేవంత్ ఇచ్చిన హామీలు అమలు కాలేదు
### - కాంగ్రెస్-బీజేపీ పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయి
### - రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్





గోదావరిఖని. నవంబర్ 28(ఆకాంక్ష) : రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి డిక్లరేషన్ సభలో చేసిన హామీలు అమలు చేయక పోవడం దురదృష్టకరమని రామ గుండం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ విమర్శించారు. గోదావరిఖని టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు..9వ షెడ్యూల్‌లో బీసీల రిజర్వేషన్ల అంశం చేర్చడానికి అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకోక పోవడం ఆశ్చర్యకరమని చందర్ పేర్కొన్నారు. అసెంబ్లీ తీర్మానాలతో సమస్యలు పరిష్కారం కావని, రాజ్యాంగ సవరణ ద్వారానే బీసీలకు న్యాయం సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్-బీజేపీ రెండూ కూడా ఈ వాస్తవం తెలిసినా ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేయొద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామాల్లోకి వచ్చే ఆ పార్టీల నేతలను ప్రశ్నించాలని ప్రజలను ఆయన కోరారు. రామగుండం నియోజకవర్గంలో రెండున్నర ఏళ్లుగా ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీ కూడా అమలు కాలేదని ఆరోపించారు. మహిళలకు ?2,500, వృద్ధులకు పెన్షన్, విద్యార్థినులకు స్కూటీలు, కల్యాణలక్ష్మి ద్వారా తులం బంగారం వంటి హామీల్లో ఒక్కటీ అమలు కాలేదని తెలిపారు. కాంగ్రెస్ నేతలు గ్రామాల్లోకి వస్తే ?60,000 ఇచ్చిన తర్వాతే ఓటు వేస్తామని చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చందర్ అన్నారు.రామగుండం నియోజకవర్గంలోని 27 గ్రామ పంచాయతీలకు బీఆర్ఎస్ పార్టీ తరఫున ఇన్‌చార్జిలు, కోఆర్డినేటర్లను నియమించినట్లు వెల్లడించారు. కష్టపడి పనిచేసే నాయకులకు అవకాశం కల్పించడానికే ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.రాబోయే ఎన్నికల్లో 27 సర్పంచ్ స్థానాలన్నీ బీఆర్ఎస్ ఖాతాలోనే చేరుతాయని, ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురుతుందని కోరుకంటి చందర్ ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఆముల నారాయణ, గోపు అయులయ్య యాదవ్, బోడ్డు రవీందర్, కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణ వేణీ,గాధం విజయ బాదె అంజలి,పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, కాల్వ శ్రీనివాన్,వేతుకు దేవరాజ్, నూతి తిరుపతి,బుర్ర శంకర్,పిల్లి రవేష్,నట్టు శ్రీనివాస్,తోకల రమేష్, ఇరుగురాళ్ల శ్రావన్, కోడి రామకృష్ణ, కిరణ్ జీ,చింటూ ఆవునూరి వెంకటేష్,పద్మ తదితరులు పాల్గొన్నారు

# యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు పటిష్ఠ చర్యలు

### - ప్రతి కళాశాల నుంచి 50 మంది అభ్యర్థులు జాబ్ మేళా కు హాజరు కావాలి
### - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లిబ్యూరో,నవంబర్-28(ఆకాంక్ష) : జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా స్థాయి జాబ్ మేళా నిర్వహణ పై వివిధ కళాశాలల యాజమాన్యులు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ..నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా టాస్క్ రీజనల్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి జాబ్ మేళా (ప్లేస్ మెంట్ డ్రైవ్) నిర్వహించాలని నిర్ణయించామని అన్నారు.జాబ్ మేళా కార్యక్రమానికి వివిధ కంపెనీలు హాజర వుతాయని, షెడ్యూల్ ఖరారు కాగానే కళాశాలలకు సమాచారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. టాస్క్ రీజినల్ సెంటర్ ద్వారా వివిధ కోర్సులలో యువతకు ఉచితంగా నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని, వీటి ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. టాస్క్ అందించే వివిధ కోర్సుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. మంథని లో మరో టాస్క్ రీజినల్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని కంపెనీలు మన జిల్లాకు ఉపాధి కల్పించేందుకు వస్తాయని, దానికి అనుగుణంగా మన విద్యార్థులను తన అర్థం చేసుకొని వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఉన్న వివిధ ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలలో ఉన్న ట్రైనింగ్ %డ% ప్లేస్



మెంట్ సెల్ విభాగం సిబ్బంది జాబ్ మేళా విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా లోని ప్రతి కళాశాల నుంచి డిగ్రీ పట్టా తీసుకున్న పూర్వపు విద్యార్థులు , ఫైనల్ ఇయర్ చదువుతున్న కనీసం 50 మంది జాబ్ మేళా కు హాజరు కావాలని, ప్రతి కళాశాల నుంచి ఒక కో ఆర్డినేటర్ ను నియమించాలని కలెక్టర్ తెలిపారు. గతంలో నిర్వహించిన జాబ్ మేళాలో ఉద్యోగం పొందేందుకు కొంతమంది అభ్యర్థులకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేందుకు రుసుమును సైతం జిల్లా యంత్రాంగం చెల్లించిందని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పడటం చాలా ముఖ్యమని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రైవేటు కళాశాలలు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో టాస్క్ సెంటర్ ఇంచార్జి కౌసల్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల కోసం యాదవ ట్రస్ట్ బృహత్ ప్రణాళిక




పెద్దపల్లిబ్యూరో,నవంబర్ 28(ఆకాంక్ష) : జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో యాదవ చారిటేబుల్ ట్రస్ట్ తన తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం పెద్దపల్లిలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు అపూర్వ స్పందన లభించింది. ఈ నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా నిరుద్యోగుల కోసం ట్రస్ట్ ఒక బృహత్ ప్రణాళికను ట్రస్ట్ ప్రకటించింది.ఇందులో భాగంగా నిరుద్యోగ యువతకు నిరంతరం ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఇకపై ప్రతి నాలుగు నెలలకు ఒకసారి వివిధ శాఖలకు సంబంధించిన ఉద్యోగ నియామక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు యాదవ చారిటేబుల్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు మారం తిరుపతి యాదవ్ తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతలో 80 నుంచి 85 శాతం మంది ఇంటి వద్దే ఉండి సంపాదించడానికి ఆసక్తి చూపుతున్నందున, వారి కోరిక మేరకు ముఖ్యంగా రాబోయే మార్చి మాసం నాటికి పెద్ద మొత్తంలో దాదాపు 5 వేల వర్క్ ఫ్రమ్ హెూమ్ ఉద్యోగాలను అందించాలని ట్రస్ట్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. యాదవ చారిటేబుల్ ట్రస్ట్ తీసుకున్న ఈ నిర్ణయం పెద్దపల్లి జిల్లా నిరుద్యోగులకు గొప్ప ఊరటనిస్తుందని,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయని తెలిపారు. యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ట్రస్టు సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల నిర్వాహకులు, ట్రస్ట్ నాయకులు సందనవేన రాజేందర్ యాదవ్, బత్తిని లక్ష్మణ్ యాదవ్, మల్లెత్తుల నాగరాజు యాదవ్, తమ్మడ బోయిన ఓదెలు యాదవ్,సభ్యులు ఎలుక కొమరయ్య, తువ్వ సతీష్ తోపాటు ట్రస్ట్ సభ్యులు,జిల్లాలోని యువతీ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల నియోజకవర్గంలో సర్పంచ్ పదవులకు వేలం పాటలు




గద్వాల నవంబర్ 28(ఆకాంక్ష) : గద్వాల నియోజక వర్గంలో సర్పంచ్ పదవులకు వేలం పాటలు కొనసాగుతున్నాయి. ఈసీ హెచ్చరించినా కూడా వేలం పాటలు బంధు కావడం లేదు. గద్వాల నియోజకవర్గంలో గురువారం మూడు పంచాయతీలకు వేలంపాట నిర్వహించి సర్పంచ్‌లను ఎన్నుకోగా శుక్రవారం కూడా మరికొన్ని పదవులకు వేలం పాటలు కొనసాగాయి.గట్టు మండలంలో తారాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా తిమ్మప్ప అనే వ్యక్తి రూ. 16.20 లక్షలకు, ముచ్చోనిపల్లి పంచాయతీ రూ. 14.90 లక్షలకు కురువ శేఖర్, మిట్టదొడ్డి పంచాయతీ సర్పంచ్ పదవిని రూ. 90 లక్షలకు కుమ్మరి శేఖర్ దక్కించుకున్నట్లు సమాచారం. గద్వాల మండలం ఈడుగోనిపల్లి గ్రామ సర్పంచ్ పదవికి రూ. 9.80 వేలు, కురువపల్లె సర్పంచ్ పదవికి రూ. 45 లక్షలు, పుటాన్పల్లి సర్పంచ్ పదవికి రూ.15 లక్షలు, వీరాపురం సర్పంచ్ పదవికి రూ. 50 లక్షలు చెల్లించి సర్పంచ్ పదవులు కైవసం చేసుకున్నారు. కేటి దొడ్డి మండలం ఉమ్మిత్యాల తండా సర్పంచ్ పదవికి రూ. 12 లక్షలు, రెండో విడత ఎన్నికలు జరిగే మల్దకల్ మండలం సద్దనోనిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవానికి రూ. 45 లక్షలు వేలం పాట పాడి పదవులు దక్కించుకున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరుగవలసిన ఎన్నికలు అపహాస్యం చేస్తూ వేలం పాటల ద్వారా పదవులు దక్కించుకోవడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి .

# వికలాంగుల కోసం జిల్లా స్థాయి క్రీడల సందడి

పెద్దపల్లి బ్యూరో. నవంబర్ 28(ఆకాంక్ష) : పెద్దపల్లి కలెక్టరేట్ పరిసరాల్లోని పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం వికలాంగుల (పిడబ్ల్యుడి) కోసం జిల్లా స్థాయి క్రీడలు, ఆటలను ఘనంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 300 మంది వికలాంగులు ఉత్సాహంగా పాల్గొనడం విశేషం.క్యారమ్స్, చెస్, జావెలిన్ త్రో, రన్నింగ్, షాట్‌పుట్ వంటి పలు విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీలను అదనపు కలెక్టర్ డి. వేణు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ వికలాంగుల ప్రతిభను వెలికి తీయడమే కాకుండా, సమాజంలో వారు ముందుకు సాగేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి డిడబ్ల్యుఓ ఇంచార్జ్ కవిత, జిల్లా విద్యా ఇంచార్జ్ కవిత, రామగుండం సిడిపిఓ అలేఖ్య పటేల్, సూపరింటెండెంట్ రాజయ్య, ఎఫ్ఆర్ఓ స్వర్ణలత, పోషణ్ అభియాన్ డీసీ అనిల్‌కుమార్, పి.ఓ. కనకరాజు, డిహెచ్ఇడబ్ల్యు సిబ్బంది, సఖి సిబ్బంది, చైల్డ్‌లైన్, ఐసిపిఎస్ సిబ్బంది, అలాగే డబ్ల్యుసిడి & ఎస్సి విభాగం సూపర్‌వైజర్లు, కమ్యూనిటీ అధ్యాపకులు హాజరయ్యారు.ప్రతీ విభాగంలో పాల్గొన్న వికలాంగులకు నిర్వాహకులు ప్రత్యేకంగా ధైర్యం చెప్పి ప్రోత్సహించారు. క్రీడల ద్వారా వారి ప్రతిభ, క్రమశిక్షణ, సామర్థ్యాలను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యమని అధికారులు తెలిపారు.


# సమ సమాజ స్థాపన పోరాట యోధుడు పూలే

## – బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్



పెద్దపల్లిబ్యూరో. నవంబర్ 28(ఆకాంక్ష) : బహుజనులకు విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు, సమసమాజ స్థాపకుడు జ్యోతిభాపూలే అని పెద్దపల్లి బీసీ జేఏసీ వైస్ చైర్మన్ కొండి సతీష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా కొండి సతీష్ మాట్లాడుతూ... సమసమాజం, సమానత్వం కోసం పోరాడిన యోధుడు పూలే అన్నారు. శ్రమ జీవులు, రైతులు, మహిళలు, బాలికలు అణగారిన వర్గాల వారి అభ్యున్నతికి తోడ్పాటును అందించాడని కొనియాడారు. తన భార్యనే తొలి ఉపాధ్యాయురాలిగా చేసి మహిళల విద్యకు పునాదివేసిన మహనీయుడు పూలే అని కీర్తించారు. మహిళలకు చదువు అక్కరలేదని, భావిస్తున్న సమయంలో భారత దేశ చరిత్రలోనే మొదటి బాలికల పాఠశాలను ఏర్పాటు చేసింది పూలే దంపతులేనని కొనియాడారు. 'సత్య శోధక సమాజం'ను ఏర్పాటు చేసి సమాజంలో అంటరానితనం, కుల వివక్ష, అంధ విశ్వాసాలపై పోరాటం చేసి ప్రజల్లో చైతన్యాన్ని తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి అని అభివర్ణించారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ పూలే మార్గంలోనే నడిచి దేశానికి అతి గొప్పదైన రాజ్యాంగాన్ని అందించారన్నారు. పూలే చూపిన మార్గాన్ని అనుసరించి బీసీలు హక్కులు, రిజర్వేషన్ల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్లు, కో కన్వీనర్లు బొల్లం భూమేష్, అబ్దుల్ మాలిక్, సలేంద్ర కొమురయ్య, అంజయ్య, భూమయ్య, కోమిటిపల్లి సధానందం, కోమిటిపల్లి రాజేందర్, అలువాల రాజేందర్, ఆకుల స్వామి వివేక్ పటేల్, రవీందర్, శ్రీనివాస్, కిరణ్, శ్రీనివాస్, బొద్దుపల్లి రామ్మూరిలు ఉన్నారు.



# జర్నలిస్టులకు ఉచిత మెగా వైద్య శిబిరం

గోదావరిఖని. నవంబర్ 28(ఆకాంక్ష) : గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం క్లబ్ ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కరీంనగర్ మెడ్ కవర్ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అనుబంధ జిల్లా అధ్యక్షులు వంశీ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా, పలువురు సీనియర్ జర్నలిస్టులతో కలిసి వంశీ, పూదరి కుమార్ మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రతి ఒక్కరు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆధునిక సమాజంలో అనేక రకాల వ్యాధులు మానవ జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని అన్నారు. ప్రధానంగా గుండె సంబంధిత వ్యాధులతో అకాల మరణం పొందుతున్న వారి సంఖ్య అధికమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక ఒత్తిళ్ల మధ్య వృత్తిని కొనసాగించే జర్నలిస్టులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆరోగ్యాలను నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. క్లబ్ విజ్ఞప్తి మేరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన మెడికవర్ హాస్పిటల్ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం, శిబిరానికి హాజరైన సుమారు 150 మంది జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. వివిధ విభాగాలకు చెందిన మెడికవర్ హాస్పిటల్ వైద్యులు టెస్ట్ రిపోర్టులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పందిళ్ళ శ్యాంసుందర్ అధ్యక్షతన జరిగిన శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి గద్దం శ్యాం కుమార్, సీనియర్ జర్నలిస్టులు అల్లంకి లచ్చయ్య, కోల లక్ష్మణ్, దయానంద్ గాంధీ, చంద్రశేఖర్, పాలకుర్తి విజయ్ కుమార్, మ్యాజిక్ రాజా, వాసు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు బైరం సతీష్, మామిడి సత్యనారాయణ, రాజ్ కుమార్, జియో శ్రీనివాస్, సురభి శ్రీధర్, శంకర్, ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్ తదితరులతో పాటు అధిక సంఖ్యలో జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు జరిగే బిఆర్ఎస్ దీక్ష దివాస్ కు తరలి రావాలి


## – బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి




గోదావరిఖని.నవంబర్ 28(ఆకాంక్ష) : బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగే దీక్షా దివస్ కార్యక్రమానికి జిల్లాలోని బిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరణ దీక్ష ప్రారంభించేందుకు సిద్దిపేటకు వెళ్లే సమయంలో కరీంనగర్ జిల్లా అల్లుగునూరు గ్రామంలో జరిగిన కేసీఆర్ అరెస్ట్ రోజును స్మరించుకుంటూ ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, కావున జిల్లా వ్యాప్తంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, %ాజా% చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ వార్డు %డ% గ్రామ అధ్యక్షులు మరియు కార్యవర్గం, మాజీ ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లతో పాటు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని, ఉదయం 10 గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని ఈ కార్యక్రమానికి వందలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

# అవసరానికనుగుణంగా మారుతున్న మనుషులు

## – నేటి సమాజపు నిజస్వరూపం



ఆకాంక్ష నిఘా విభాగం : మనిషి స్వభావం, మనస్తత్వం, సంబంధాలు ఇవన్నీ కాలంతో, వరిస్థితులతో మారుతుంటాయి. "ఈ సమాజంలో నమ్మేంత మంచి వాళ్లు లేరు నమ్మలేనంత చెడ్డ వాళ్లు లేరు అవసరానికి తగ్గట్టు మారడమే మనిషి లక్ష్యం" అనే వ్యాఖ్య నేటి జీవన విధానానికి అద్దం పడుతోంది.

సమాజంలో చోటుచేసుకుంటున్న మార్పులు, వ్యక్తిగత ప్రయోజనాలు, పోటీ వాతావరణం ఇవన్నీ కలిసి మనుషుల ప్రవర్తనపై గణనీయమైన ప్రభావం చూపుతున్నాయి. అనేక సంఘటనలు చూస్తుంటే సంబంధాలు కూడా ప్రయోజనాల చుట్టూ తిరుగుతున్నాయి. నమ్మకం, స్నేహం, కుటుంబ బంధాలు కూడా పరిస్థితుల ఆధారంగా మారిపోతున్నాయన్న భావన ప్రజల్లో పెరుగుతూనే ఉంది. అవసరానికి తోడు నిలిచే వారు అవసరం పూర్తయ్యాక సంబంధాలను దూరంగా ఉంచే పరిస్థితి తరచూ కనిపిస్తోంది. ఇదే కారణంగా 'మంచివాళ్లు లేరు' అన్న విరక్తి ఒకవైపు పెరుగుతుంటే, 'చెడ్డవాళ్లు కూడా అంతగా లేరు' అన్న నిజాన్ని మరోవైపు అంగీకరించాల్సి వస్తోంది. సైకాలజీ నిపుణుల ప్రకారం, ప్రతి వ్యక్తి తన పరిస్థితులు, అవసరాలు, ఒత్తిళ్లు, లక్ష్యాల ప్రకారం ప్రవర్తనను మార్చుకోవడం సహజమే. కానీ అది సంబంధాలు, విలువలు, నైతికతలను ప్రభావితం చేసే స్థాయికి వెళ్లడం ఆందోళన కలిగించే విషయం. నేటి యువత కూడా ఇదే భావనను ఎదుర్కొంటున్నారు. పరిశ్రమలు, విద్యా రంగం, రాజకీయాలు, ఉద్యోగ వ్యవస్థ ప్రతిచోటా మారుతున్న వ్యక్తిగత మనస్తత్వం స్పష్టంగా కనిపిస్తోంది. సామాజిక శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం, సమాజం మొత్తం చెడ్డదికాదు, మానవత్వం కూడా అంతరించ లేదని చెబుతున్నారు. కానీ నమ్మకం దెబ్బతినే ఘటనలు ఎక్కువవుతుండడం వల్ల ప్రజలలో అపనమ్మకం పెరుగుతున్నదని వారు అభిప్రాయపడ్డారు. అవసరాలు, అవకాశాలు, ప్రయోజనాలు వ్యక్తుల మధ్య దూరాలు సృష్టిస్తున్నాయని, అయినప్పటికీ మంచి సంబంధాలు, సత్సంగం, సానుభూతి విలువలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. మొత్తానికి కాలం మారినా, పరిస్థితులు మారినా, మన సంబంధాలు, నిజాయితీ, మానవత్వం మాత్రం మారకూడదన్న సందేశమే ఈ ఆలోచన మనందరికీ గుర్తు చేస్తోంది. కొంతమంది ఏదో ఏదో రకాలుగా ప్రజాస్వామ్యంలో పారే హీరోలుగా చలామణి అవుతూ మేము చెప్పిందే వేదం మేము చేసే ధర్మం ఆద రోడ్లు కూల్చివేస్తున్నారు. ఇంకొక దగ్గర కూల్చివేయాలి అని చెప్పుతూ ఉన్న కొన్ని వాట్సాప్ మీడియాలో చూస్తే పలువురు ఆశ్చర్యానికి గురవుతున్నారు. వాట్సాప్ మీడియాలో అంటే సమాజానికి మేలు చేయాలి సొంత ప్రయోజనాల కాదు కానీ సొంత ప్రజల కోసమే పాకులాడుతూ కొన్ని రోజులు దూరంగా ఉన్నట్టు నటిస్తూ మరికొన్ని రోజులు దగ్గరగా ఉన్నట్టు భావిస్తూ పబ్బం గాడుపుతున్న ఇలాంటి సోషల్ మీడియా వ్యక్తులను చూస్తే సమాజం సిగ్గుపడాలని ప్రజలు భావిస్తున్నారు. సమాజంలో ప్రత్యేక వృత్తిలో ఉండి సొంత అవసరానికి తగ్గట్టుగా ఎవరు అధికారంలో ఉంటే వారికి వత్తాసు పలుకుతూ బయటికి కనిపించని సెటిల్మెంట్లు చేస్తూ సోషల్ మీడియాలో నిరంతరం ఏదో సమస్యల మీద పోరాటం చేస్తున్నట్లు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు కొంతమంది వీణ వేషాలు వేస్తున్న బాగోతాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు సోషల్ మీడియాలో బహిరంగ కామెంట్లు చేసిన విధానం మర్చిపోకముందే మళ్లీ జోకులు మొదలుపెట్టిన విధానం చూస్తే ఇట్టే అర్థమవుతుందని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికైనా ఇలాంటి నకిలీ దొంగ సోషల్ మీడియా వ్యక్తుల సమాచారాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలువురు కోరుతున్నారు.

# పాపన్నపేటలో ఉపాధ్యాయురాలు వెంకటసుబ్బమ్మకు ఘన సన్మానం



మెదక్,నవంబర్ 28(ఆకాంక్ష) : మెదక్ జిల్లా పాపన్నపేట మండలం మిన్పూర్‌లోని ఎంపీపీ స్కూల్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయురాలు జి. వెంకట సుబ్బమ్మ ఉద్యోగ విరమణ సందర్భంగా పి.ఆర్.టి.యు పాపన్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘన సన్మానం చేశారు. దీర్ఘకాలం పాటు విద్యారంగానికి సేవలందించిన వెంకటసుబ్బమ్మ గారి సేవలను వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పంతులు రాజు మాట్లాడుతూ "విద్యార్థుల అభ్యున్నతికి, బోధనలో నిబద్ధతకు వెంకటసుబ్బమ్మ గారి సేవలు స్ఫూర్తిదాయకం" అన్నారు. మాజీ పత్రిక సంపాదకవర్గ సభ్యులు వెంకట్ రామ్ రెడ్డి, జిల్లా భాజీ అధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అంజనా చారి, కొణిటి శ్రీనివాసులు, భవాని ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కిషన్, జిల్లా ఉపాధ్యక్షులు దేవయ్య, సిద్ధిరాములు మాట్లాడారు. జిల్లా బాధ్యులు ధనుంజయ చారి, సాయిలు, మధుసూదన్, పి.ఆర్.టి.యు సీనియర్ నాయకులు సంపత్ కుమార్, మండల బాధ్యులు మల్లేశం, పండరి, వాసవి, నాగరాణి లతో పాటు సిఆర్పి మహేశ్వరి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉపాధ్యాయ వృత్తిని మరింత ప్రతిష్టాత్మకంగా నిలబెట్టిన వెంకటసుబ్బమ్మ గారి సేవలు చిరస్మరణీయమని నాయకులు పేర్కొన్నారు.

# చలిపులితో వణికి పోతున్న గ్రామాలు

రాయపోల్ నవంబర్ 28(ఆకాంక్ష) : చలిపులితో గ్రామాలు వణికి పోతున్నాయి. దీనికి తోడు తెల్లవారుజాము నుంచి పొగ మంచు కమ్మేయడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలో శుక్రవారం ఉదయం ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు పొగ మంచు కమ్మి వేయడంతో వాహనదారులు లైట్లు వేసుకొని ముందుకు సాగారు. దట్టమైన పొగ మంచు ఏర్పడడంతో రోడ్లపై వాహనాలకు ఎంతో ఇబ్బందిగా మారింది. రాయపోల్ మండల కేంద్రం నుంచి దౌల్తాబాద్ వరకు పొగ మంచు రావడంతో వాహనాలు ఎదురెదురు కనిపించకుండా పోయాయి. ఉదయం 5 గంటలకు రాయపోల్ నుంచి తిమ్మక్కపల్లి వరకు చాలామంది యువకులు మార్నింగ్ వాకింగ్ చేస్తుంటారు. అయితే పొగ మంచు వల్ల మార్నింగ్ వాకర్స్ కు కూడా ఇబ్బందిగా మారింది. వారు సెల్ ఫోన్ లైట్ ద్వారా మార్నింగ్ వాకింగ్ చేయడం కనిపించింది. పొగ మంచుతోపాటు చలి విపరీతంగా పెరగడంతో గ్రామాల్లో వృద్ధులు, పిల్లలు చలితో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.



చలి మంటలు కాపు కొని ఉపశమనం పొందుతున్నారు. రెండు, మూడు రోజుల నుంచి చలి తీవ్రత ఎక్కువ కావడంతో సాయంత్రం వేళలో వీధులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. శుక్రవారం ఏర్పడిన పొగ మంచు వలన వాహనదారులు. రైతులు ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు.

# కాంగ్రెస్ పార్టీ బీసీల కళ్లలో మట్టి కొట్టింది...

## - రెండేళ్లుగా డ్రామాలు ఆడి మొండిచేయి చూపించింది...
## - బీసీ వర్గాలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధమవుతున్నారు...
## - హుజురాబాద్ లో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మా వాళ్లందరినీ గెలిపించుకుంటాం.
## - నేనే స్వయంగా ప్రజల దగ్గరికి వెళ్ళి ఓటు అడుగుతా. - ఈటల రాజేందర్

కమలాపూర్ నవంబర్ 28(ఆకాంక్ష) : కాంగ్రెస్ పార్టీ బీసీల కళ్లలో మట్టి కొట్టిందని,రెండేళ్లుగా డ్రామాలు ఆడి మొండిచేయి చూపించిబీసీ వర్గాలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధమవుతున్నారని పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ విమర్శించారు.హుజురాబాద్ లో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మా వాళ్లందరినీ గెలిపించుకుంటాం. నేనే స్వయంగా ప్రజల దగ్గరికి వెళ్ళి ఓటు అడుగుతానన్నారు. కమలాపూర్ మండల కేంద్రంలో తన నివాసంలో గ్రామపంచాయితీలకు పోటీ చేసే అభ్యర్థులు, నాయకులతో అయన సమావేశ అయ్యారు. అనంతరం అయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు కామారెడ్డి డిక్లరేషన్ లో 42 శాతం బీసీలకు స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి రకరకాల డ్రామాలాడి మొండి చేయి చూపించారు. ఎన్నికలు వస్తాయని తెలిసినా సరైనా ఏర్పాట్లు లేవు. సర్వర్లు పని చేయడం లేదని కావలసిన సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. కొన్ని జిల్లాల్లో 17% మరికొన్ని జిల్లాల్లో 21% మాత్రమే బీసీలకు రిజర్వేషన్లు దక్కాయి. రెండు సంవత్సరాల నిరీక్షణ తరువాత బీసీల కళ్లలో మట్టికొట్టారు. బీసీ వర్గాలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధమవుతున్నారు. గ్రామాల్లో గతంలో పనిచేసిన సర్పంచులకు ఇప్పటివరకు బిల్లులు ఇవ్వలేదు. అనేక మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. వచ్చిన డబ్బులు కూడా ఖర్చు చేయకుండా చేశారు. మళ్ళీ పోటీ చేయాలంటే భయపడుతున్నారు. రేపు నామినేషన్ చివరి రోజు.. కానీ చాలా ఊర్లలో బతిలాడి నామినేషన్ వేయించాల్సి వస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వాలు గుణపాఠం తెచ్చుకొని స్థానిక సంస్థలను బ్రతికించాలి. హుజురాబాద్ లో 107 గ్రామపంచాయితీలున్నాయి. మొదటి విడతలో కమలాపూర్ మండలంలో ఎన్నికలు జరుతున్నాయి. 25 ఏళ్లుగా ఈ నియోజకవర్గంలో అన్ని ఎన్నికల్లో అన్ని పదవులు మేమే గెలుచుకుంటూ వస్తున్నాం. వార్డు మెంబర్లు, సర్పంచ్, ఎంపీటీసీ గెలవకుండా %మీరూ% గెలవడం అంత సులభం కాదు. గ్రామాలలో నేరుగా సంబంధం వారికే ఉంటుంది. ఇవి అతి కీలకమైన ఎన్నికలు. 25 ఏళ్లుగా ప్రజలతో సంబంధం ఉన్న వానిగా పోటీ చేసేవారికి అండగా ఉండి గెలిపిస్తానని మాట ఇచ్చాను. ప్రజల ఆశీర్వాదంతో ఈసారి కూడా గెలిపించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. రేపు కమలాపూర్ లో నామినేషన్లు చివరి రోజు. నామినేషన్ల విత్ డ్రా పూర్తి అయ్యాక గ్రామాలలో ప్రజలకు అప్పీలు చేసుకుని మా వారిని గెలిపించండి.. మీ ఆశీర్వాదంతో మళ్లీ మీకు



సేవ చేసే అవకాశం కల్పించాలని నేనే స్వయంగా కోరతాను. ఇన్నాళ్లు నా గెలుపులో కీలక పాత్ర పోషించిన వారిని గెలిపించుకోవడం నా బాధ్యత. హుజురాబాద్ ప్రజానీకానికి నేను వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాను నోట్లో నాలుకలా ఉండి, మీ మధ్యలో ఉండి, మీకు సేవ చేసే అభ్యర్థులను గెలిపించండి. మీరు మెచ్చిన, నచ్చిన అభ్యర్థులను మాత్రమే సాధ్యమైనంత మేరకు ఎంపిక చేస్తామని విజ్ఞప్తి చేస్తున్నాను. కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ రెండే. గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వ నిధులు లేవు, కేంద్రం నిధులు మాత్రమే వస్తున్నాయి. చౌరస్తాలో బల్బులు వెలగాలన్నా, సిమెంట్ రోడ్లు వేయాలన్నా, మొరీలు కట్టాలన్నా, అంగన్వాడీ బిల్లింగ్ కట్టాలన్నా, గ్రామ పంచాయితీ సిబ్బంది జీతాలు రావాలన్నా కేంద్రం నిధులు మాత్రమే దిక్కు. బీజేపీకి ఓటు వేస్తే ఎక్కువ మొత్తంలో నిధులు తీసుకొని వస్తానన్నారు.

# శీర్షిక ఓటరు మేలుకో

వస్తున్నాయి పంచాయతీ ఎన్నికలు
వస్తున్నారు నవాబులు

నాయకుల మాటలు అందని
ద్రాక్షా గుత్తులు అని గుర్తుంచుకో
సాన పెట్టు నీ ధిమాకు

ముందు నుయ్యి వెనుక గొయ్యి
కండ్లు తెరచి ఓటు వెయ్యి

మద్యానికి బానిసై భవిష్యత్
మరిచిపోకుజి
డబ్బుకు ఓటు హక్కును దాసోహం
చేయకుజి

నాయకుల మాయ మాటలు విని
ఆగమాగం కాకు అరిగోస పడకు
దారి తప్పి బురద లో కూరకు

ఎన్నికల ముందు దండాలు పెడతారు
ఎన్నికల తరువాత మంట పెడతారు

ఇది కవిత కాదు కలత
ముందు తరాల బవిత

ఓటు హక్కును సద్వినియోగం
చేసుకోవాలని కోరుకుంటూ



రచన మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ
మార్కెట్ కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9347042218

# కో..అంటే కోకాపేట ..కోట్లల్లో ఎకరం..

## - తాజాగా ఎకరం 151 కోట్లకు అమ్మకం - నియోపోలీస్ ప్లాట్ల వేలంలో రికార్డుస్థాయి ధరలు

హైదరాబాద్, నవంబర్ 28 (ఆకాంక్ష న్యూస్) : భూమిలో బంగారం పండుతుందని అంటుంటారు. కానీ భూములు బంగారమయ్యాయని ఇప్పుడు నిరూపితం అయ్యింది. హైదరాబాద్ లో భూముల విలువ బంగారాన్ని మించి పెరిగిపోయి రికార్డు సృష్టిస్తున్నాయి. కోకాపేట్ పరిసర ప్రాంతాల్లో కోట్లు పలుకుతున్నాయి. శుక్రవారం నిర్వహించిన ఈ వేలంలో కోకాపేట నియోపోలీస్ భూములు రికార్డు స్థాయి ధర పలికాయి. రెండో విడత వేలంలో ఎకరాకు ఒకటి కాదు రెండు కాదు ఏకంగా.. 151 కోట్ల రూపాయలు పలికి హెచ్ఎండిఎకు కోట్లు కురిపించాయి. రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలం కోకాపేటలో భూములు.. కో అంటే కోట్లు పలుకుతున్నాయి. శుక్రవారం హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ) ఆధ్వర్యంలో కోకాపేటలోని నియోపొలిస్ లేఅవుట్‌లో నిర్వహించిన ఈ-వేలంలో ఎకరం రూ.151.25 కోట్ల రికార్డు ధర పలికింది. నియోపోలిస్‌లోని ప్లాట్ నంబర్ 15, 16లోని 9.06 ఎకరాలను ప్రభుత్వం వేలం వేయగా.. రూ.1,353 కోట్లు ఆదాయం లభించింది. హైదరాబాద్ కోకాపేట్ లో ఉన్న భూముల రెండో విడత ఈ-వేలం శుక్రవారం ముగిసింది. నియోపోలిస్ దగ్గర ఉన్న ప్లాట్ నెంబర్ 15 లో ఎకరానికి 151 కోట్ల 25 లక్షలు పలికిన ఎకరం ధర పలికి రికార్డు సృష్టించింది. అదే విధంగా ప్లాట్ నెంబర్ 16 లో ఎకరం ధర 147 కోట్ల 75 లక్షలు పలికింది.రెండో విడత వేలంలో భాగంగా 9.06 ఎకరాల భూమిని వేలం వేసిన ఊఓఆం .. 1,3 కోట్ల 52 లక్షల ఆదాయాన్ని పొందింది. ఎ÷-లాట్ నెంబర్ 15 లో 4.03 ఎకరాలకు గాను 609 కోట్ల 55 లక్షలు పొందినట్లు ఊఓఆం అధికారులు తెలిపారు. అదే విధంగా ఎ÷-లాట్ నెంబర్ 16 లో 5.03 ఎకరాలకు గాను 743 కోట్లు పొందినట్లు పేర్కొన్నారు. నవంబర్ 25న జరిగిన మొదటి విడత వేలంలో రికార్డు స్థాయిలో ఎకరానికి 137.25 కోట్లు పలికిన సంగతి తెలిసిందే.. కోకాపేట నియోపోలిస్ లో 29 ఎకరాలతో పాటు మూసాపేట దగ్గర ఉన్న 16 ఎకరాల భూములకు వేలం వేసేందుకు సిద్ధమైంది హెచ్ఎండీఏ.డిసెంబర్ 3, 5 తేదీల్లో మిగతా ఎలాట్లకు ఈ వేలం జరగనుంది. కోకాపేట్ నియోపోలీస్ ప్లాట్లకు ఎకరానికి 99 కోట్లు, కోకాపేట గోల్డెన్ మైల్ ప్లాట్లకు 70 కోట్లు, మూసాపేట్ ప్లాట్ల కు 75 కోట్ల చొప్పున ప్రారంభ ధరను నిర్ణయించింది హెచ్ఎండీఏ. కోకాపేటలోని నియోపోలిస్ లేఅవుట్‌లో ప్లాట్లను కొనుగోలు చేసే వారికి ఆకాశమే హద్దుగా ఎన్ని ఫ్లోర్లయినా నిర్మించుకునేందుకు అనుమతులు ఇస్తారు. ఈ లేఅవుట్‌లో అత్యాధునిక సదుపాయాలతో అభివృద్ధి చేశారు. దాదాపు 300 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. 40 ఎకరాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించారు. ఇందులో సైక్లింగ్ ట్రాక్స్, 45 మీ. వెడల్పైన రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ సదుపాయాలను కల్పించారు. అలాగే కమర్షియల్, రెసిడెన్సీ, ఎంటర్‌టైన్‌మెంట్‌ల అవసరాలకు భవనాలు నిర్మించుకునేందుకు అనుమతించనున్నారు.

# తెలంగాణ ఈగిల్ భారీ ఆపరేషన్

## - డ్రగ్స్ ముఠాలో 2వేలమంది పెడ్లర్లు
## - 50మంది నైజీరియన్ల అరెస్ట్‌తో కదులుతున్న డొంక

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 28 : డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణను మార్చేందుకు ఈగల్ టీమ్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో తెలంగాణ ఈగల్ టీమ్, ఎన్‌సీబీ, ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు సంయుక్తంగా జరిపిన ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. న్యూఢిల్లీలోని 20 ప్రాంతాల్లో.. గడువు తీరిన 50 మందికిపైగా నైజీరియన్లు ఉంటున్నట్లు గుర్తించింది. వారిని ఈ టీమ్ అదుపులోకి తీసుకుంది. నోయిడా, గ్వాలియర్, విశాఖపట్నం తదితర నగరాల్లో ఈ డ్రగ్స్‌తో సంబంధాలు ఉన్న కీలక నిందితులను అరెస్ట్ చేసింది.నాలుగు ప్రాంతాల్లో 5,340 ఎక్స్ సిటీ మాత్రలు, 250 గ్రాముల కొకైన్, 109 గ్రాముల హెరాయిన్, 250 గ్రాముల మెథాంఫెటమైన్‌ను సీజ్ చేసింది. ఢిల్లీలోని 59 మ్యూల్ ఖాతాలతోపాటు 16 డ్రగ్స్ కేంద్రాలను గుర్తించింది. ఇక నైజీరియాకు చెందిన 107 బ్యాంకు ఖాతాలు ఈగల్ టీమ్ స్తంభింప జేసింది. మల్నాడు రెస్టారెంట్, మహీంద్రా యూనివర్సిటీ కేసులో నైజీరియన్ నిక్‌ను అరెస్ట్ చేసింది. దేశవ్యాప్తంగా ఈ ముఠాతో దాదాపు 2 వేలకు పైగా డ్రగ్స్ వినియోగదారులు,పెడ్లర్లు ఉన్నట్లు ఈగల్ టీం గుర్తించింది. ఢిల్లీ నుంచి డ్రగ్స్ పార్శిళ్లు.. బూట్లు, దుస్తులు, కాస్మోటిక్ వస్తువులు, చెప్పులు మధ్యలో డ్రగ్స్ పెట్టి కొరియర్ ద్వారా సప్లై చేసినట్లు పోలీసులు దర్యాప్తులో వెల్లడైంది. శ్రీ మారుతి కొరియర్స్, డీటీడీసీ, ప్రొఫెషనల్ కొరియర్స్, షిప్ రాకెట్, ఇండియా పోస్ట్, ఢిల్లీ వేరీ, బ్లూ డార్ట్, ట్రాక్ ఆన్ తదితర కొరియర్స్ నెట్‌వర్క్‌ను ఈ నైజీరియన్ ముఠా ఉపయోగించినట్లు ఈ కేసు విచారణలో బహిర్గతమైంది. రికొద్ది రోజుల్లో నూతన సంవత్సర వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో డ్రగ్స్ కంట్రోల్‌కు ఈగల్ టీమ్ భారీ ఆపరేషన్ చేపట్టింది. ఈ సందర్భంగా అంతర్జాతీయ డ్రగ్స్ ఆపరేషన్‌ను ఛేదించింది. ఢిల్లీలో అరెస్ట్ చేసిన 50 మందిని హైదరాబాద్‌కు తరలించేందుకు ఈ టీమ్ ఇప్పటికే చర్యలు చేపట్టింది. వీరిని హైదరాబాద్‌కు తరలించిన తర్వాత కోర్టులో హాజరుపరచనుంది. అనంతరం వీరిని మరింత లోతుగా విచారణ జరపనుందని తెలుస్తోంది. ఈ విచారణలో మరిన్నీ కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని ఈగల్ టీమ్ భావిస్తోంది. ఈ విచారణలో వీరు చెప్పే కీలక ఆధారాలతో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని సమాచారం.

# బెదిరింపులకు ఆధునిక భారత్ లొంగదు

## - మన రక్షణ కవచం సుదర్శన చక్రం - ఉడిపి పర్యటనలో ప్రధాని మోడీ

బెంగళూరు, నవంబర్ 28 : ఆధునిక భారత్ ఎలాంటి బెదిరింపులకు తలొగ్గదని, పౌరుల రక్షణ కోసం ఎంత దూరమైనా వెళ్తుందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. కర్ణాటక పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. శుక్రవారం ఉడుపిలోని ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠాన్ని సందర్శించారు. ఈసందర్భంగా లక్ష కంఠ భగవద్గీత పఠనంలో పాల్గొని గీతా పారాయణం చేశారు. అనంతరం భక్తులు, గాయకులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. గతంలో ఉగ్రదాడులు జరిగినప్పుడు అప్పటి ప్రభుత్వాలు ఏమీ చేయకుండా చూస్తుండిపోయాయి. కానీ, నయా భారత్ అలా కాదు. ఎవరి ముందు తలవంచదు. దేశ రక్షణ విషయంలో ఎన్నటికీ వెనుకడుగు వేయదు. ఆపరేషన్ సిందూర్‌లో మన సంకల్పాన్ని ప్రపంచం చూసింది. మన మిషన్ సుదర్శన చక్ర.. శత్రువులను నాశనం చేస్తుందని మోదీ వెల్లడించారు. శ్రీకృష్ణుడి స్ఫూర్తితో దేశానికి సుదర్శన చక్ర భద్రతా కవచాన్ని ఏర్పాటు చేయనున్నట్లు గతంలో ప్రధాని తెలిపిన సంగతి తెలిసిందే. రాబోయే పదేళ్లలో దేశంలోని అన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో సాంకేతిక ఆధారిత వ్యవస్థల ద్వారా పూర్తిస్థాయి సురక్షా కవచం ఏర్పాటు చేయడమే ఈ మిషన్ ఉద్దేశం. గీతలో శ్రీకృష్ణుడి బోధనలు ప్రతి యుగానికి సంబంధించినవి. మన జాతీయ విధానాన్ని అవి నిర్దేశిస్తాయి. ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలని కృష్ణుడు బోధించాడు. 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్', 'సర్వజన్ హితయ' అనే నినాదాలు గీత నుంచి స్ఫూర్తి పొందినవే. మహిళల రక్షణపై శ్రీ కృష్ణుడి సందేశమే.. రిజర్వేషన్ల చట్టానికి మార్గనిర్దేశనం అన్నారు.. శాంతి, సత్యాన్ని సాధించడం కోసం అవసరమైతే దురాగతాలకు పాల్పడే వారిని అణచివేయాలని గీత మనకు బోధిస్తుందని మోదీ తెలిపారు.అంతకుముందు ఉడుపిలో మోదీ రోడ్ షో నిర్వహించారు.అనంతరం కృష్ణ ఆలయానికి చేరుకున్న ప్రధానికి పుతిగే మఠాధిపతి సుగుణెళింద్ర తీర్థుల ఆధ్వర్యంలో అష్ట మఠాధిపతులు ఘనంగా స్వాగతం పలికారు.ఈసందర్భంగా కనకనకిండి నుంచి శ్రీకృష్ణుడి మూలవిరాట్‌ను మోదీ దర్శించుకున్నారు.అనంతరంలక్షకంఠ భగవద్గీత పారాయణంలో ప్రధాని పాల్గొన్నారు. గీతలోని 10 శ్లోకాలనుఆయన అలవోకగా పఠించారు.ఈ సందర్భంగా మఠాధిపతిమాట్లాడుతూ ప్రధానిపై ప్రశంసలుకురిపించారు.మోదీ అర్జునుడంటూ కొనియా డా రు. ప్రధాని సేవలను ప్రశంసిస్తూ.. 'భారత భాగ్య విధాత' అనే బిరుదును ప్రదానం చేశారు.

# చిరంజీవి ట్రస్ట్‌కు విదేశీ విరాళాలు

హైదరాబాద్, నవంబర్ 28 : మెగాస్టార్ చిరంజీవి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు మరో అవకాశం చిక్కింది. చెప్పనవసరం లేదు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వేలాది మందికి ఆయన సహాయం అందించారు. అయితే ఆయన సేవాగుణం నుంచే ఉద్భవించినదే 'చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్'. దాదాపు 27 ఏళ్లుగా ఈ సంస్థ ద్వారా బ్లడ్ అండ్ ఐ బ్యాంక్ సేవలతో ఎంతో మంది రక్తం, నేత్రాలు పొంది పునర్జీవనం పొందుతున్నారు. కరోనా సమయంలో కూడా ఈ ట్రస్ట్ విశేష సేవలను అందించింది. తాజాగా చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ ఒక శుభవార్తను ప్రకటించింది. చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్‌ను ఎఫ్‌సీఆర్ఏ కింద నమోదు చేసుకునేందుకు కేంద్ర హోంశాఖ అవకాశం కల్పించింది. దీనిద్వారా ఈ ట్రస్ట్ ఇకపై విదేశాల నుంచి కూడా విరాళాలు తీసుకునే వెసులుబాటును పొందింది. ఈ విషయాన్ని కేంద్ర హోంశాఖ అధికారులు అధికారికంగా ప్రకటించారు.

# ఆరోగ్యం



## మీ మూత్రం ఏ రంగులో ఉంటే ఎంత నీరు త్రాగాలో తెలుసా

ఎండాకాలంలో ఇంట్లో నుంచి బయటకు అడుగుపెట్టాలంటేనే భయపడే పరిస్థితి ఉంది. తెలుగు రాష్ట్రాల్లో భానుడి భగభగలు తక్కువేం లేవు. మండే సమ్మర్ లో మన శరీరం డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుంది. అయితే ఇదే సమయంలో మన శరీరం మనకు ఒక ముఖ్యమైన సంకేతాన్ని పంపుతుంది తెలుసా? అదే మన మూత్రం రంగు. మూత్రం రంగు మీ ఆరోగ్యం గురించి ఎన్నో విషయాలు చెబుతుంది. ముఖ్యంగా మీరు ఎంత నీరు తాగుతున్నారో తెలియజేస్తుంది. సమ్మర్ లో లేత పసుపు, తెలుపు లేదా కొన్నిసార్లు గోధుమ రంగులో మూత్రం రావడం అనేది మీ శరీరంలో నీటి కొరత ఉందని తెలియజేసే స్పష్టమైన సంకేతం. ఈ విషయాన్ని తేలికగా తీసుకుంటే మాత్రం ప్రమాదంగా మారే అవకాశం ఉంటుంది. కాబట్టి అసలు మీ మూత్రం రంగును బట్టి మీరు ఎంత నీరు తాగాలో ఇప్పుడు తెలుసుకుందాం.

మీ మూత్రం రంగు ఎందుకు మారుతుందో తెలుసా? మూత్రం రంగు మారడానికి అనేక కారణాలు ఉండవచ్చు. వాటిలో కొన్ని ముఖ్యమైనవి ఏంటో ఇప్పుడు చూద్దాం. శరీరంలో నీటి కొరత (డీహైడ్రేషన్) ఇది మూత్రం రంగు మారడానికి ప్రధాన కారణం. మీ శరీరంలో నీటి శాతం తగ్గితే మూత్రం మరింత ముదురు రంగులోకి మారుతుంది. నీటి కొరత తీవ్రతను బట్టి రంగులో మార్పులు కనిపిస్తాయి. ఆహారం మీరు తీసుకునే ఆహారం కూడా మీ మూత్రం రంగుపై ప్రభావం చూపుతుంది. ఉదాహరణకు క్యారెట్ లో ఉండే బీటా కెరోటిన్ అనే వర్ణద్రవ్యం మీ మూత్రాన్ని కాషాయం రంగులోకి మార్చవచ్చు. అలాగే కొన్ని రకాల ఆహారాలు ఇతర రంగుల మార్పులకు కూడా కారణం కావచ్చు. మెడిసిన్స్ మీరు వాడుతున్న కొన్ని రకాల మెడిసిన్స్ కూడా మీ మూత్రం రంగును మార్చగలవు. కొన్ని మందుల వల్ల మూత్రం గోధుమ, నలుపు లేదా ముదురు పసుపు రంగులోకి మారే అవకాశం ఉంది.

ఒకవేళ ఏదైనా ప్రత్యేకమైన ఆహారం లేదా మందుల వల్ల మీ మూత్రం రంగు మారినట్లు అనిపిస్తే వెంటనే భయపడాల్సిన అవసరం లేదు. కానీ సాధారణ రోజుల్లో మీ మూత్రం రంగులో మార్పు వస్తే మాత్రం తప్పకుండా అప్రమత్తంగా ఉండాలి. ఇది మీ శరీరం డీహైడ్రేషన్‌కు గురవుతోందని హెచ్చరించే సంకేతం కావచ్చు.

**డీహైడ్రేషన్ ప్రమాదకరమైన లక్షణాలు**


నీటి కొరత కేవలం మూత్రం రంగును మార్చడమే కాకుండా మీ శరీరంపై అనేక రకాలుగా ప్రభావం చూపుతుంది. మన శరీరం దాదాపు 60 శాతం నీటితోనే తయారైంది. శరీరంలో నీటి సమతుల్యత దెబ్బతింటే అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు. అందుకే డీహైడ్రేషన్ కు సంబంధించిన కొన్ని లక్షణాలను ఎప్పుడూ నిర్లక్ష్యం చేయకండి. తీవ్రమైన దాహం తక్కువ మూత్రవిసర్జన ముదురు రంగులో మూత్రం అలసట మరియు నీరసం తలనొప్పి తల తిరగడం పొడిబారిన చర్మం, పెదవులు గుండె దడ ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే నీరు త్రాగడం ప్రారంభించండి. అవసరమైతే డాక్టర్ ని సంప్రదించడం ఉత్తమం. మీ మూత్రం రంగు ప్రకారం ఎంత నీరు త్రాగాలో చూడండి లేత పసుపు లేదా స్పష్టమైన నీరు లాంటి రంగు మీ మూత్రం రంగు లేత పసుపు లేదా స్పష్టమైన నీరు లాంటి రంగులో వస్తుంటే మీ శరీరం పూర్తిగా హైడ్రేటెడ్‌గా ఉందని అర్థం. అంటే మీ శరీరం ఆరోగ్యంగా ఉంది..మీకు తగినంత నీరు అందుతోందని అర్థం. కాబట్టి మీరు ప్రస్తుతం త్రాగుతున్న నీటి పరిమాణాన్ని కొనసాగించండి. లేత ముదురు పసుపు రంగు మీ మూత్రం లేత ముదురు పసుపు రంగులో వస్తుంటే కొద్దిగా డీహైడ్రేషన్ ప్రారంభమైందని అర్థం. అంటే మీ శరీరంలో తేలికపాటి నీటి లోపం ఉంది. కాబట్టి వెంటనే ఒక గ్లాసు నిండా నీరు త్రాగాలి. రోజంతా తగినంత నీరు త్రాగడానికి ప్రయత్నించండి. కొంచెం ముదురు పసుపు రంగు మీ మూత్రం కొంచెం ముదురు పసుపు రంగులో వస్తుంటే డీహైడ్రేషన్ ఉందని స్పష్టంగా కనిపిస్తోంది. మీ శరీరం నీటి కోసం ఎదురు చూస్తోందని అర్థం. వెంటనే 2-3 గ్లాసుల నీరు త్రాగాలి. మీ శరీరానికి తగినంత నీరు అందేలా శ్రద్ధ వహించండి. నీటిని క్రమం తప్పకుండా త్రాగడం అలవాటు చేసుకోండి. ముదురు పసుపు లేదా తేనె రంగు. మీ మూత్రం రంగు ముదురు పసుపు లేదా తేనె రంగులో ఉంటే ఇది ప్రమాదకరమైన డీహైడ్రేషన్ సంకేతం. మీ శరీరం చాలా నీటిని కోల్పోయిందని ఇది తెలియజేస్తుంది. వెంటనే కనీసం ఒక పెద్ద బాటిల్ నిండా నీరు త్రాగాలి. మీకు ఏమైనా ఇతర సమస్యలు అనిపిస్తే వెంటనే డాక్టర్ ని సంప్రదించడం చాలా ముఖ్యం.

ఆరోగ్యకరమైన వ్యక్తి రోజుకు ఎంత నీరు త్రాగాలి? ఆయుష్ మంత్రిత్వ శాఖ ప్రజారోగ్య సలహా ప్రకారం ఒక ఆరోగ్యకరమైన వ్యక్తి ప్రతిరోజూ కనీసం 12-16 కప్పులు అంటే సుమారు 3-4 లీటర్ల నీరు త్రాగాలి. ముఖ్యంగా వేసవి కాలంలో ప్రతి 20 నిమిషాలకు ఒక కప్పు నీరు త్రాగడం వల్ల మీ శరీరంలో నీటి నిల్వలు సరిగ్గా ఉంటాయి, డీహైడ్రేషన్ బారిన పడకుండా మిమ్మల్ని మీరు కాపాడుకోవచ్చు.

## గ్రీన్ చిల్లి చికెన్ తినాలంటే అదృష్టం ఉండాలి ఇంట్లోనే ఈజీగా ఎలా చేసుకోవచ్చో చూడండి


నాన్ వెజ్ లో ప్రతి ఒక్కరూ ఇష్టపడే చికెన్ తో అనేక రకాల వెరైటీలు చేయవచ్చు. ఇందులో ఒకటి గ్రీన్ చిల్లి చికెన్. భారతీయ,చైనీస్ వంటకాలలో బాగా ప్రాచుర్యం పొందిన రుచికరమైన రెసిపి ఇది. చికెన్ ను వివిధ రకాల సాస్ లు, ముఖ్యంగా పచ్చిమిర్చి వేసి దీనిని తయారుచేస్తారు. ఇది ఘాటుగా, కొద్దిగా తీపిగా, పుల్లగా ఉండే ప్రత్యేకమైన రుచిని కలిగి ఉంటుంది. గ్రీన్ చిల్లి చికెన్ స్టార్టర్ గా లేదా నూడిల్స్ లేదా ఫ్రైడ్ రైస్‌తో కలిపి తింటే చాలా రుచిగా ఉంటుంది. గ్రీచ్ చిల్లి చికెన్ ను ఇంట్లోనే ఈజీగా ఎలా చేసుకోవచ్చో చూడండి.

గ్రీన్ చిల్లి చికెన్ తయారీకి కావలసిన పదార్థాలు -బోన్ లెస్ చికెన్ - 500 గ్రాములు -పచ్చిమిర్చి - 10-15 -ఉల్లిపాయలు - 2 మీడియం సైజు -కాప్సికమ్- 1 మీడియం సైజు -సోయా సాస్ - 2 టేబుల్ స్పూన్లు -రెడ్ చిల్లి సాస్ - 1 టేబుల్ స్పూన్ -టొమాటో కెచప్ - 1 టేబుల్ స్పూన్ -ఉప్పు - రుచికి తగినంత -మిరియాల పొడి - 1/2 టీ స్పూన్ -కొత్తిమీర - కొద్దిగా -నువ్వులు -కొంచెం - అల్లం - 1 ఇంచు ముక్క -వెల్లుల్లి - 5-6 రెబ్బలు -వెనిగర్ - 1 టేబుల్ స్పూన్ -చికెన్ స్టాక్ లేదా నీరు - 1/4 కప్పు -కార్న్‌ఫ్లోర్ - 2 టేబుల్ స్పూన్లు -నూనె - వేయించడానికి సరిపడినంత.



గ్రీన్ చిల్లి చికెన్ తయారీ విధానం -ముందుగా ఒక గిన్నెలో చికెన్ ముక్కలు, కొద్దిగా ఉప్పు, మిరియాల పొడి వేసి బాగా కలిపి 15-20 నిమిషాలు పక్కన పెట్టండి. -తర్వాత ఒక కడాయిలో ఆయిల్ వేడి చేసి మ్యారినేట్ చేసిన చికెన్ ముక్కలను బంగారు రంగు వచ్చే వరకు బాగా వేయించి పక్కకు తీసి పెట్టుకోండి -ఇప్పుడు మరొక కడాయిలో కొద్దిగా ఆయిల్ వేడి చేసి సన్నగా తరిగిన అల్లం, వెల్లుల్లి వేసి సుమారు ఒక నిమిషం వేయించండి. -ఇప్పుడు చీలికలు చేసుకున్న పచ్చిమిర్చి వేసి ఒక నిమిషం పాటు వేయించండి. పచ్చిమిర్చి ఘాటును బట్టి మీరు ఎక్కువ లేదా తక్కువ వేసుకోవచ్చు. -తర్వాత పెద్ద ముక్కలుగా కట్ చేసుకున్న ఉల్లిపాయలు వేసి అవి కొద్దిగా మెత్తబడే వరకు వేయించండి. -ఇప్పుడు చతురస్రాకారంలో కట్ చేసుకున్న కాప్సికమ్ ముక్కలు వేసి ఒక నిమిషం పాటు వేయించండి. వాటిని మరీ ఎక్కువగా ఉడికించకూడదు..కొద్దిగా క్రంచీగా ఉండాలి. -సోయా సాస్, రెడ్ చిల్లి సాస్, టొమాటో కెచప్, వెనిగర్ వేసి బాగా కలపండి. -ఇప్పుడు చికెన్ స్టాక్ లేదా నీరు పోసి ఒకసారి బాగా కలపండి. రుచికి తగినంత ఉప్పు వేసుకోండి. -సాస్ మరగడం ప్రారంభించిన తర్వాత కార్న్‌ఫ్లోర్ పేస్ట్ ను కొద్ది కొద్దిగా వేస్తూ కలుపుతూ ఉండండి. సాస్ చిక్కబడే వరకు ఉడికించండి. -వేయించిన చికెన్ ముక్కలను సాస్ లో వేసి బాగా కలపండి. చికెన్ కు సాస్ బాగా పట్టేలా కొన్ని నిమిషాలు ఉడికించండి. -చివరగా సన్నగా తరిగిన కొత్తిమీర, నువ్వులు వేసి గార్నిష్ చేయండి. అంతే గ్రీన్ చిల్లి చికెన్ రెడీ. -వేడి వేడిగా నూడిల్స్, ఫ్రైడ్ రైస్ లేదా రోటీతో తింటే నోట్లో బ్లాస్టే.

## గోదారొళ్ల స్పెషల్ పాల ముంజలు.. ఒక్కటి తింటే,ఇంకోటి అడుగుతారు,ఎలా ప్రిపేర్ చేయాలంటే?



పాల ముంజల స్టఫింగ్ తయారీ కోసం కావాల్సిన పదార్థాలు: పచ్చికొబ్బరి ముక్కలు - 2 కప్పులు.

బెల్లం తురుము - 1 కప్పు నీళ్లు -½ కప్పు యాలకులు పొడి - 1 టీస్పూన్.నెయ్యి - 1 టీస్పూన్ పాల ముంజలపై పిండి తయారీ కోసం కావాల్సిన పదార్థాలు: పాలు - 2 కప్పులు.చక్కెర - 2 టీస్పూన్లు బొంబాయి రవ్వ -½ కప్పు బియ్యం పిండి -½ కప్పు ఉప్పు - చిటికెడు.


తయారీ విధానం: ముందుగా, ఒక మిక్సీలో పచ్చి కొబ్బరిని మెత్తగా గ్రైండ్ చేసి, ఒక గిన్నెలో పెట్టుకోండి. స్టవ్ మీద కడాయి పెట్టి,½ కప్పు నీళ్లు వేసి, అందులో బెల్లం తురుము వేసి కరిగించండి. బెల్లం కరిగిపోయిన తర్వాత, అందులో గ్రైండ్ చేసిన పచ్చి కొబ్బరి వేసి బాగా కలపండి. స్టఫింగ్ మిశ్రమం బాగా ముదిరిన తర్వాత, యాలకుల పొడి మరియు నెయ్యి వేసి బాగా కలపండి. తరువాత, ఈ మిశ్రమం చల్లారనివ్వండి. చల్లారిన స్టఫింగ్ నుండి చిన్న చిన్న బాల్స్ తయారుచేసి, వాటిని ఒక ప్లేట్లో పెట్టుకోండి. తరువాత, మరో కడాయి తీసుకుని 2 కప్పుల పాలు, 2 టీస్పూన్లు చక్కెర వేసి వేడి చేయండి. పాలు పొంగొట్టిన తర్వాత, బొంబాయి రవ్వ, బియ్యం పిండి, చిటికెడు ఉప్పు వేసి బాగా కలపాలి. ఈ పిండి దగ్గరపడిన తర్వాత, స్టవ్ ఆఫ్ చేసి చల్లారనివ్వాలి. చల్లారిన పిండి మీద నెయ్యి మర్చి, పిండితో పెద్ద నిమ్మకాయ ఆకారంలో ఉండలు చేసుకోండి. తర్వాత, ఈ ఉండలలో పచ్చి కొబ్బరి బెల్లం స్టఫింగ్ పెట్టి నెమ్మదిగా మూసివేయండి. ఇలా అన్ని ఉండలను తయారుచేసి ప్లేట్లో పెట్టుకోండి. చివరగా, స్టవ్ మీద కడాయి పెట్టి, ఆయిల్ వేడి చేసుకోండి. వేడి అయిన తర్వాత, మధ్యస్థ ఉష్ణోగ్రతలో పాల ముంజలు వేయించండి. రెండు నిమిషాలు వేయించి, గరిటెతో తిప్పుతూ వేయించండి. పాల ముంజలు దోరగా వేయించిన తర్వాత, వాటిని ప్లేట్లోకి తీసుకోండి. ఇక, మిగిలిన పాల ముంజలను కూడా ఈ విధంగా వేయించుకుని, రుచికరమైన పాల ముంజలు అందరికి తినడానికి అందుబాటులో ఉంటాయి.

## కొన్ని రోజుల్లోనే శరీరంలో అద్భుతాలు చేసే జొన్న దిబ్బ రొట్టె.. షుగర్ పేషెంట్లు కూడా తినొచ్చు,ఎలా చేయాలంటే




జొన్న దిబ్బరొట్టె తయారుచేయడానికి కావలసిన పదార్థాలు జొన్న పిండి- 2 కప్పులు మినప పిండి- 1/2 కప్పు బియ్యం రవ్వ లేదా ఇడ్లీ రవ్వ- 1/2 కప్పు ఉల్లిపాయ- 1 చిన్నది పచ్చిమిర్చి - 2-3 కొత్తిమీర- కొద్దిగా జీలకర్ర- 1/2 టీ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్- 1/2 టీ స్పూన్ ఉప్పు - రుచికి తగినంత నూనె లేదా నెయ్యి- కాల్చడానికి తగినంత నీరు - పిండి కలుపుకోవడానికి తగినంత. జొన్న దిబ్బరొట్టె తయారీ విధానం -ఒక పెద్ద గిన్నెలో జొన్న పిండి,మినప పిండి వేసుకోవాలి. మీరు మినపప్పును నానబెట్టి రుబ్బుకుని వేసుకుంటుంటే ముందుగా దానిని మెత్తగా రుబ్బుకుని ఈ పిండిలో కలపాలి. -మీరు బియ్యం రవ్వ లేదా ఇడ్లీ రవ్వను ఉపయోగిస్తుంటే వాటిని కూడా ఈ పిండిలో వేసుకోవాలి. ఇది దిబ్బరెట్టెకు కొంచెం గట్టిదనం, క్రిస్పీనెస్ ఇస్తుంది. -తర్వాత సన్నగా తరిగిన ఉల్లిపాయ, పచ్చిమిర్చి, కొత్తిమీర, జీలకర్ర, అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి బాగా కలపాలి.-రుచికి తగినంత ఉప్పు వేసి మరొకసారి బాగా కలపాలి. -కొద్ది కొద్దిగా నీరు పోసుకుంటూ పిండిని మరీ గట్టిగా కాకుండా మరీ పలుచగా కాకుండా దోశ పిండి కంటే కొంచెం చిక్కగా కలుపుకోవాలి. పిండి ఉండలు లేకుండా బాగా కలపడం ముఖ్యం. -కలిపిన పిండిని కనీసం 15-20 నిమిషాలు నాననివ్వాలి. దీనివల్ల పిండి బాగా కలిసి దిబ్బరెట్టె మెత్తగా వస్తుంది. -ఇప్పుడు స్టవ్ మీద మందపాటి పెనం లేదా నాన్ స్టిక్ పాన్ పెట్టి వేడి చేయాలి. -పెనం బాగా వేడెక్కిన తర్వాత పెనం మీద కొద్దిగా నూనె లేదా నెయ్యి వేసి గరిటెడు పిండిని తీసుకొని పెనం మధ్యలో మందపాటిగా వేయాలి. దీనిని దోశలాగా పలుచగా రుద్దకూడదు. సుమారు 1/2 నుంచి 3/4 అంగుళం మందంలో ఉండేలా చూసుకోవాలి.

# సినిమా న్యూస్




# మా వాళ్లని విలన్లగా చూపించడం నచ్చలే!

ఒకప్పుడు తెలుగు సినిమాలో విలన్ అంటే? ఆ పాత్ర హిందీ నటుడు మాత్రమే పోషించాలి. దేశంలో ఎంతో మంది నటు లున్నా? ప్రత్యేకించి దక్షిణాది నటులెంతో మంది ఉన్నా? తెలుగు ప్రతిభావంతులున్నా కూడా హిందీ నటులకు మాత్రమే ఆ పాత్ర బాధ్యతలు అప్పగిం చేవారు. ఆ నటుడి ముక్కు మోహం తెలుగు ఆడియన్స్ కు తెలియక పోయినా బలవంతంగా తీసుకొచ్చి మరీ రుద్దేవారు. ఈ ట్రెండ్ కొన్ని దశాబ్దాల పాటు కొనసాగింది. ఇప్పుడే కాస్త ట్రెండ్ మారింది. దక్షిణాది నటులతోపాటు, తెలుగు నటులకు కూడా ప్రాధన్యత ఇవ్వడం అన్నది కనిపిస్తుంది. చిరంజీవి జనరేషన్ హీరోల



నుంచి మహేష్ జనరేషన్ వరకూ చాలా మంది హిందీ నటులు తెలుగు సినిమాలు చేసారు. ఈ నేపథ్యంలో తాజాగా బాలీవుడ్ నటుడు సునీల్ శెట్టి సౌత్ సినిమాలపై అసంతృప్తిని వ్యక్తం చేసారు. మీరెందుకు దక్షిణాదిన సినిమాలు చేయడం లేదు? అంటే.. మంగళూరు మూలాలున్న తనకు సౌత్ నుంచి తరచుగా ఆఫర్లు వస్తుంటాయని, కానీ అవి చాలా వరకు నెగెటివ్ పాత్రలే కావడం తనకు నచ్చడం లేదన్నారు.హిందీ నటులను బలమైన విలన్లగా చూపిస్తుంటారు. తెరపై ఆ పాత్రలు బాగా పండుతున్నాయి. రజనీకాంత్ అభిమానిగా అందుకే: కానీ హీరో పాత్ర వాళ్లను తీవ్రంగా డామినేట్ చేస్తుంది. హీరో ఎంటర్ అయ్యే సరికి విలన్ ప్రాధాన్యత పూర్తిగా తగ్గిపోతుంది. విలన్ పది దెబ్బలు కొడితే? హీరో ఒక దెబ్బ కొడితే చాలు. విలన్ పని అయిపోతుంది. ఇవి చాలా సిల్లీగా అనిపిస్తాయి. సౌత్ మేకర్స్ లో ఈ ఆలోచన అస్సలు నచ్చదు. అందుకే సౌత్ లో చాలా సినిమాల్లో అవకాశాలు వచ్చినా నటించలేదు. రజనీకాంత్ హీరోగా నటించిన %-%దర్బార్%-% లో మాత్రం విలన్ గా నటించాను. అందుకు కారణంగా లేకపోలేదు. నేను రజనీకాంత్ అభిమానిని. ఆయనతో కలిసి మళ్లీ నటించే అవకాశం వస్తుందో? లేదో? అన్న భయంతో ఒకే చెప్పాను అన్నారు. అందుకే ఆ సినిమాలో అతిథిగా: %-%నటుడిగా మాత్రమే సౌత్ లో అవకాశాలను వదులుకుంటున్నా. కానీ అక్కడ మూలాలు మాత్రం ఎప్పటికీ మర్చి పోను. ప్రాంతీయ సినిమాను ఎప్పుడూ గౌరవిస్తాను. తన మాతృభాష అయిన తుళులో నిర్మించిన %-%జై%-% అనే చిత్రంలో ఒక చిన్న అతిథి పాత్రలో నటించి ఆ సినిమాకు మద్దతుగా నిలిచారు. ఆ సినిమాను ఎంకరేజ్ చేయాలనే ఉద్దే శంతోనే అందులో నటించినట్లు తెలిపారు. ఏ భాష నటుల్ని అయినా ఒకే తరహా పాత్రలకు పరిమితం చేయడం అన్నది సరైన విధానం కాదన్నారు.

# అద్దంలో దాగి ఉన్నది శర్మా భూతం



అద్దంలో దాగిన ఆ భూతాన్ని కనిపెట్టారా? అందంగా ఉంది.. సొగసు ఆరబోస్తోంది. తనను తానే చూసుకుని మురిసిపోతోంది.

కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. ఈ సొగసరి భూతం పేరు -ఐషా శర్మ. చిరుత బ్యూటీ నేహా శర్మ సోదరి. బిహార్ కి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకుడి గారాల పట్టీ. శర్మగాళ్ మరోసారి అందాల ఆరబోతతో చెలరేగిపోయింది. బ్లాక్ కలర్ శాటిన్ ఫ్రాక్ లో ఐషా తన అందాలను ఎలివేట్ చేస్తూ, అలా అద్దంలో సొగసులను ప్రదర్శిస్తోంది. ప్రస్తుతం ఈ యూనిక్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో జోరుగా వైరల్ అవుతోంది. ఐషా ఈ కొత్త లుక్‌లో టూ హాలి గా ఉ ందంటూ ప్రశంసలు కురుస్తున్నాయి. కెరీర్ మ్యాటర్ కి వస్తే, ఐషా శర్మ మోడల్‌గా తన కెరీర్‌ను ప్రారంభించింది. ఆయుష్మాన్ ఖురానా మ్యూజిక్ వీడియో -ఇక్ వారీ-తో పాపులరైంది. ఆ తర్వాత యాక్షన్ థ్రిల్లర్ -సత్యమేవ్ జయతే-లో జాన్ అబ్రహం, మనోజ్ బాజ్‌పాయ్‌లతో కలిసి బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత హార్డీ సంధు రాసిన -కుడియాన్ లాహౌర్ దియాన్-, అర్జున్ కనుంగో రాసిన -రాంగ్రేజ్-, స్టెబిన్ బెన్ రాసిన -తేరా హౌకే నాచ్దా ఫిరా- వంటి మ్యూజిక్ వీడియోలతో పాటు -షైనింగ్ విత్ ది శర్మాస్- అనే వెబ్ షోలో కూడా కనిపించింది. -సత్యమేవ జయతే తర్వాత ఈ భామకు ఎందుకనో సరైన సినిమా ఆఫర్ లేదు. కెరీర్ పరంగా ఇటీవల పూర్తిగా ఖాళీ అయిపోయింది. ప్రస్తుతానికి సోషల్ మీడియా ప్రకటనల ద్వారా ఆర్జనను కొనసాగిస్తోంది. వాణిజ్య ప్రకటనల్లో నటిస్తూ మోడల్‌గా తన కెరీర్ బండిని నడిపిస్తోంది. ఐషా నిరంతర ఫోటోషూట్లతో అభిమానులకు అన్ లిమిటెడ్ ట్రీట్ ఇస్తోంది.

# లేడీ ఓరియెంటెడ్ చిత్రాలు.. కంటెంట్ ముఖ్యం కీర్తి!

నేషనల్ అవార్డ్ విన్నర్, స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్.. ఇప్పుడు రివాల్వర్ రీటా మూవీతో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. చంద్రు దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా మరికొన్ని గంటల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. లేడీ ఓరియెంటెడ్ జోనర్ లో రూపొందుతున్న ఆ మూవీ.. తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో విడుదల అవ్వనుంది. అయితే లేడీ ఓరియెంటెడ్ జోనర్ పై కీర్తి సురేష్ రీసెంట్ గా చేసిన కామెంట్స్.. సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారాయి. ఆడియన్స్ కు లేడీ ఓరియెంటెడ్ సినిమాలపై ఇంట్రెస్ట్ లేదని వ్యాఖ్యానించారు. అలాంటి చిత్రాలకు ప్రజాదరణ కూడా లేదని అన్నారు. ఆ తర్వాత తమ ఫేవరెట్ హీరోయిన్ మూవీ అయినా ఆసక్తి చూపించరని అన్నారు. ఆ రోజు అభిమాన హీరో సినిమా రిలీజ్ అయితే మాత్రం ఫస్ట్ డే ఫస్ట్ షో చూస్తారని అభిప్రాయపడ్డారు. సినీ ప్రియులు ఇప్పుడు అలా చేంజ్ అయ్యారని అనడంతో నెట్టింట అది చర్చనీయాంశంగా మారింది. దీంతో అనేక మంది నెటిజన్లు, సినీ ప్రియులు స్పందిస్తున్నారు. కీర్తి సురేష్ చేసిన కామెంట్స్ పై తమ అభిప్రాయాలు కూడా వ్యక్తం చేస్తున్నారు. లేడీ ఓరియెంటెడ్ చిత్రాలను కూడా అంతా చూస్తారని.. కానీ కంటెంట్ ముఖ్యమని చెబుతున్నారు. కంటెంట్ బాగుంటే.. కచ్చితంగా మంచి హిట్స్ గా నిలుస్తాయని అంటున్నారు. ఇప్పటికే హిట్స్ గా నిలిచిన లేడీ ఓరియెంటెడ్ సినిమాలను గుర్తు చేస్తున్నారు. స్టార్ హీరోల చిత్రాలపై ఆధిపత్యం చెలాయించిన సినిమాలు కూడా ఉన్నాయని అంటున్నారు.సీనియర్ హీరోయిన్ అనుష్క నటించిన అరుంధతి మూవీ.. 2009లో రిలీజ్ అయ్యి బాక్సాఫీస్ వద్ద రూ.70 కోట్లకు పైగా సాధించింది. ఆ తర్వాత



ఇటీవల శ్రద్ధా కపూర్ యాక్ట్ చేసిన స్త్రీ 2 సినిమా.. భారీ వసూళ్లను రాబట్టింది. దాదాపు రూ.800 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. బాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో అతి పెద్ద హిట్స్ లో ఒకటిగా నిలిచింది. రీసెంట్ గా కళ్యాణి ప్రియదర్శన్.. నటించిన లోకా మూవీ అత్యధిక వసూళ్లు సాధించిన మలయాళం సినిమాగా నిలిచింది. ఇవన్నీ లేడీ ఓరియెంటెడ్ చిత్రాలు అయినా సూపర్ హిట్స్ అయ్యాయి. అందుకు ముఖ్య కారణం కంటెంటే. అది ఆడియన్స్ ను ఆకట్టుకునేలా ఉ ంటే.. ఎంత పోటీ ఉన్నా హిట్ గా నిలవడం ఖాయం. అయితే కీర్తి కామెంట్స్ లో కొన్ని మాత్రం నిజమే అయినా.. కంటెంట్ ఉంటే ఏదైనా సాధ్యమనే చెప్పాలి.

# పదేళ్ల తర్వాతా అలా పిలుస్తున్నారని హీరో ఎమోషనల్





ఏదైనా పాత్ర ప్రజల్లోకి బలంగా వెళ్లింది అనడానికి సింబాలిక్ ఏది? అంటే.. దశాబ్ధం గడిచాక కూడా అదే పాత్ర పేరును గుర్తు పెట్టుకుని ఆ ప్రాంతంలోకి వచ్చిన నటుడిని ఆ పేరుతో పిలిస్తే, అది కచ్చితంగా బలమైన ముద్ర వేసిన పాత్ర అని చెప్పొచ్చు. ఇప్పటికీ రాంజానా (ధనుష్ నటించిన తొలి హిందీ సినిమా) చిత్రంలోని కుందన్ పేరును మర్చిపోకుండా పదేళ్ల తర్వాత కూడా వారణాసి వీధుల్లో కుందన్ అనే పేరుతో ఆ నటుడిని పిలవడం నిజంగా గొప్ప విషయం. -తేరే ఇష్క్ మే- ప్రమోషన్స్ లో ఉన్న ధనుష్ ఇదే విషయాన్ని చెబుతూ, తనకు వారణాసి ప్రజలతో ఉన్న అనుబంధం గురించి మాట్లాడారు. అక్కడ తనను పదేళ్ల తర్వాతా కుందన్ అని పిలుస్తున్నారని, ఇది మరపురాని జ్ఞాపకం అని ధనుష్ ఎమోషనల్ అయ్యారు. రాంజానా విడుదలైన పదేళ్లకు అదే దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్ తెరకెక్కించిన తేరే ఇష్క్ మే రిలీజవుతోంది. ఈ సందర్భంగా వారణాసిలో మహదేవ్ ని సందర్శించిన ధనుష్ ఎంతో ఎమోషనల్ గా ఆ నగరం గురించి, అక్కడ ప్రజల అభిమానం గురించి మాట్లాడాడు. ధనుష్ స్వయంగా సోషల్ మీడియాలో వారణాసి పర్యటన ఫోటోలను కూడా షేర్ చేసారు.

గంగానది పరిసరాల్లో నిశ్శబ్ద క్షణాలు గడుపుతూ, సూర్యాస్తమయాన్ని చూస్తూ, భక్తిలో మునిగిపోయిన ధనుష్ ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి. ఈ సందర్శన సమయంలో వారణాసి- బనారస్ తో తనకున్న ఆధ్యాత్మిక సంబంధం , మహాదేవ్ పై తనకున్న విశ్వాసం గురించి ధనుష్ మాట్లాడారు. బనారస్ నగరం తనకు ఆధ్యాత్మిక మేల్కొలుపు అని మహదేవ్‌కు తనను తాను అర్పించుకున్నానని అన్నారు. వ్యక్తిగతంగా తాను పరివర్తన చెందిన అద్భుత ప్రదేశంగా బనారస్ ని ధనుష్ అభివర్ణించాడు. అతడు మాట్లాడుతూ-"వారణాసి నాకు కేవలం ఒక నగరం మాత్రమే కాదు.. అది ఒక ఆధ్యాత్మిక మేల్కొలుపు.. నేను ప్రతి వీధితో, ప్రతి ఘాట్‌తో, ప్రతి ఆలయంతో కనెక్ట్ అయ్యాను. మహదేవ్ కారణంగా నాలో ఒక మేల్కొలుపు వచ్చింది. నన్ను నేను మహాదేవ్‌కు అర్పించాను%--% అని ధనుష్ ఎమోషనల్ అయ్యారు.

తేరే ఇష్క్ మెయిన్ వివరంలోకి వెళితే... ధనుష్ తో కలిసి నటించిన రాంఝనా (2013) 10వ వార్షికోత్సవం సందర్భంగా ఆనంద్ ఎల్ రాయ్ ఈ చిత్రాన్ని ప్రకటించారు. ఈ చిత్రంలో శంకర్ (ధనుష్) తో ప్రేమలో పడే ముక్తి అనే యువతి పాత్రలో కృతి సనన్ నటించారు. శంకర్ ను తీవ్రమైన, అనూహ్యమైన తిరుగుబాటుదారుడిగా ఈ చిత్రంలో చూపించారు. పరిస్థితులు ప్రేమికులను వేరు చేసినప్పుడు, శంకర్ ఆ బాధను తట్టుకోవడానికి కష్టపడతాడు. ఆ సమయంలో దీనికి కారణమైన దిల్లీపై ఎలాంటి శపథం చేసాడనేది తెరపైనే చూడాలి. ఈ చిత్రాన్ని గుల్షన్ కుమార్, టి-సిరీస్ - కలర్ యెల్లో ప్రొడక్షన్స్ బ్యానర్లపై ఆనంద్ ఎల్ రాయ్, హిమాన్షు శర్మ, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ నిర్మించారు. ఈరోజు(28నవంబర్) ఈ చిత్రం థియేటర్లలో విడుదలైంది. దీనికి ఎ.ఆర్. రెహమాన్ సంగీతం అందించారు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com